


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 22, మార్చి 2026


# రజకుల భూములపై రాబందులు

- ప్రభుత్వం ఇచ్చిన భూములపై బడా బాబుల కన్ను
- తప్పుడు సర్వే నెంబర్లతో దురాక్రమణ
- వెనక నుండి కథ నడిపిస్తున్న ప్రభుత్వ పెద్దలు
- డబ్బుకు దాసోహం అంటున్న రెవెన్యూ, పోలీసు యంత్రాంగం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)** -భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రామాంజనేయులకాలనీ పంచాయతీ పరిధిలోని సైనికపురి (రజక కాలనీ) 1986వ సంవత్సరం లో రజకులకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం ప్రభుత్వం 137/1 సర్వే నెంబర్ లోని రజకులకు ఇచ్చిన 5.20 కుంటల భూముల పై బడా బాబుల కన్ను పడింది. టీడీపీ ప్రభుత్వం 102 రజక కుటుంబాలకు పట్టాలు ఇచ్చినా 40 సంవత్సరాలుగా లబ్దిదారులైన రజకులకు ఆ భూమిపై హక్కు లేదంటూ తప్పుడు సర్వే నెంబర్లతో భూములను ఆక్రమించుకునేందుకు ప్రభుత్వ పెద్దల అండతో పావులు కదుపుతున్నారు. ప్రస్తుతానికి 100 రజక కుటుంబాలు తలా ఒక 100 గజాలలో ఇల్లులను కట్టుకొని జీవనం సాగిస్తున్నారు. ఎకరం 34 కుంటల ప్రభుత్వం ఇచ్చిన స్థలం ప్రస్తుతానికి నిరుపయోగంగానే ఉంది.




# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పోలీస్ తనిఖీలు

: పోలీస్ కమిషనర్




**ఖమ్మం, సూర్య బ్యూరో :** నేరాల నియంత్రణలో భాగంగా అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఏటియం సెంటర్లు, బ్యాంకుల పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి వేళలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను, వాహనాలను తనిఖీ చేశారు. అదేవిదంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా ఇసుక, గంజాయి , రేషన్ బియ్యం వంటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

# పంట నష్టంపై క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టాలి

-అప్పులు చేసిన రైతులకు అండగా ప్రభుత్వం నిలబడాలి
-అసెంబ్లీ సమావేశాల్లో రైతు సమస్యను ప్రస్తావిస్తాను
-ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి దృష్టికి పంట నష్టం తీసుకెళ్తాం
-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు





# సమైక్యతా సౌరభం.. రంజాన్ సంబరం!

- ముస్లిం సోదరులతో తుంబూరు దయాకర్ రెడ్డి ఆత్మీయ ఆలింగనం





**ఖమ్మం, సూర్య బ్యూరో** భారతీయ జీవన స్రవంతిలో అంతర్భాగమైన గంగా-జమునా తెహజీబ్‌కు నిలువుటద్దంగా, మత సామరస్యానికి మకుటాయమానంగా రంజాన్ పర్వదిన వేడుకలు శనివారం జిల్లా కేంద్రంతో పాటు ఏదులాపురం ప్రాంతంలో మిన్నంటాయి.

# రజకుల భూముల పై రాబందులు


R.C.No.
OFFICE OF THE MANDAL REVENUE OFFICER
KOTHAGUDEM.
Form of order of Assignment of House-Sites
Kothagudem Mandal, Khammam Dist.
Standing Order No. 21 Paragraph 1, Clause (1)
CONDITIONS

అయితే రజకులు ఇది ప్రభుత్వం ఇచ్చిన స్థలమని పేర్కొంటూ చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని వారి స్థోమతకు తగ్గట్టు ఇల్లులను నిర్మించుకున్నారు. అయితే ఈ సర్వే నెంబర్ పై ప్రభుత్వం ఇచ్చినట్లు చెబుతున్న ఇళ్ల స్థలాలు ప్రభుత్వ రికార్డులలో లేవంటూ కొందరు అక్రమార్కులు తప్పుడు కేసులు బనాయించి కోర్టులలో కేసులను సైతం వేశారు. అక్కడితో ఆగకుండా తప్పుడు సర్వే నెంబర్లతో ఈ భూములను ఆక్రమించుకొని ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో పలుమార్లు రెవెన్యూ అధికారులు, పోలీసు యంత్రాంగం దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ వారి నుంచి ఎలాంటి సానుకూల స్పందన లేకపోవడంతో వారు బిక్కుబిక్కుమంటు జీవనం సాగిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకోవాలని సహతలాడుతున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక మంత్రి అనుచరులే రజకుల భూములపై పెత్తనం చెలాయిస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. రోజువారి పనులు చేసుకొని రూపాయి... రూపాయి కూడపెట్టుకుని ఇల్లులు కట్టుకున్న రజకుల స్థలాలపై అక్రమార్కులు బుల్డోజర్ తో వస్తామంటూ బెదిరింపులకు దిగడం ఒకరకంగా భయాందోళన వాతావరణాన్ని సృష్టిస్తోంది. రజకులకు అండగా వచ్చిన ఒక మహిళ నాయకురాలు ఇంటిపై సైతం ఈ అక్రమార్కులు దాడికి ఉపక్రమించడం పలువురిని విస్మయానికి గురిచేస్తుంది. ఆక్రమణలను కూల్చివేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులకు అనుకూలంగా పాలకవర్గం వ్యవహరిస్తే రజకుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చే ప్రమాదం సైతం పొంచి ఉంది. ఈ విషయంలో రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వ పెద్దలు సానుకూలంగా స్పందించి ఐదు ఎకరాల 20 కుంటల ప్రభుత్వ భూమిని రజకులకు ఇప్పిస్తే తప్ప వారికి న్యాయం జరిగేలా లేదు. ఆ భూమిని ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల స్థలాల కింద వాటిని నమోదు చేసి వారు ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక చేయూతనియవలసిన అవసరం కూడా ఎంతైనా ఉంది. రజకులకు అండగా వచ్చే వారిపై ప్రత్యక్ష దాడులకు దిగుతూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నప్పటికీ పోలీసు యంత్రాంగం సైతం ఇదేమి తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపణలు ఉన్నాయి. ఇల్లులు నిర్మించుకున్న రజకులు రాత్రి సమయాలలో నిద్రించాలన్న భయపడాల్సిన పరిస్థితి రజకుల కాలనీలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ విషయంలో ప్రభుత్వ యంత్రాంగం స్పష్టమైన హామీ ఇచ్చి రజకుల భూమిపై హక్కు పత్రాన్ని ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు భావిస్తున్నారు

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘనంగా ఈద్ సేవా కార్యక్రమం






కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 54వ డివిజన్ యూత్ ఆధ్వర్యంలో ఈద్ సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేమియా పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజల్లో పండుగ వాతావరణాన్ని నెలకొలిపారు. స్థానిక యువకులు, పెద్దలు కలిసి రోడ్డు పక్కన ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి, ప్రయాణికులు మరియు భక్తులకు సేమియా పాయసం అందజేశారు. ముస్లిం సోదరులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని సేవా భావాన్ని ప్రతిబింభించారు . చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొనడంతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జనసేన టౌన్ ప్రెసిడెంట్ ఎండి సాధిక్ , ఎండి అన్వర్ , పొనుగోటి సంపత్ , షఫీ పాల్గొని సేవా కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం పెంపొందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, యువత తీసుకున్న ఈ మంచి కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అభినందనలు తెలిపారు.

# సమైక్యతా సౌరభం.. రంజాన్ సంబరం!







ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**సంక్షేమ పథకాలపై భరోసా**

ఏదులాపురం మున్సిపాలిటీ మద్దులపల్లిలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. “ఇందిరమ్మ ప్రభుత్వం మైనారిటీల పక్షపాతి. విద్యా, ఉపాధి రంగాల్లో ముస్లిం సోదరులకు అండగా ఉంటూ, పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే మంత్రి పొంగులేటి లక్ష్యం“ అని భరోసా ఇచ్చారు.

**ఆత్మీయ ఆతిథ్యం**

పండుగ వేళ ఆత్మీయతను చాటుతూ మద్దులపల్లిలోని ఎస్.కె. జానీ నివాసానికి, ఖమ్మం నగరంలోని సీనియర్ నాయకులు ఎస్.కె. ఇమామ్ భాయ్ గృహానికి వెళ్లిన దయాకర్ రెడ్డి, వారి ఆతిథ్యాన్ని స్వీకరించి ఈద్ ముబారక్ తెలియజేశారు. ఈ వేడుకల్లో ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్ గొడ్డుగొర్ల కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టంపై క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టాలి

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– వడగండ్ల వాన, ఈదురుగాలులకు దెబ్బతిన్న మొక్కజొన్న పంట నష్టానికి రైతులకు తక్షణమే పరిహారం అందేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో ప్రకృతి వైపరీత్యం వల్ల మొక్కజొన్న పంటకు జరిగిన భారీ నష్టంపై ఆయన శనివారం స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడగండ్ల వానకు, భారీ ఈదురుగాలులకు మండలంలో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, దీంతో రైతులు ఆర్థికంగా భారీగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి, అప్పులు చేసి సాగు చేసిన పంటలు చేతికొచ్చే సమయంలో నాశనం కావడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి, పంట నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం సమగ్ర నివేదికను రూపొందించి ప్రభుత్వానికి వెంటనే పంపాలని సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న ఈ తీవ్రమైన సమస్యను ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో స్వయంగా ప్రస్తావిస్తానని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, నష్టపోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం అందేలా తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అన్నదాతలు అధైర్యపడవద్దని, అండగా ఉంటానని అయన పేర్కొన్నారు.



# జెట్టి దైవవరం మృతి ప్రజా పోరాటాలకు తీరనిలోటు

**-సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి....**
**-దైవవరం మృతదేహానికి నివాళు లర్పించిన సిపిఎం బృందం...**



భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)- అమరజీవి గెట్టి కన్నయ్య సతీమణి సిపిఎం పార్టీ సానుభూతిపరురాలు దైవవరం మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి అన్నారు. శనివారం అనారోగ్యంతో మృతి చెందిన దైవవరం మృతదేహాని సిపిఎం బృందం సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ దైవవరం భర్త కన్నయ్య ప్రధానోపాధ్యాయుడిగా పదవీ విరమణ పొందిన అనంతరం అశోక్ నగర్ కొత్త కాలనీ శాఖ కార్యదర్శిగా పనిచేశారని గుర్తు చేశారు. దైవవరం మేనల్లుడు తోటకూర సైదయ్య కొత్త కాలనీలో పార్టీ నిర్మించడంలో కీలక పాత్ర పోషించారని దైవవరం మరిది జెట్టి సూర్యం సైతం అయ్యప్ప కాలనీలో పార్టీ బలోపేతానికి అనేక రకాల పోరాటాలు నిర్వహించాలన్నారు. ఆ కుటుంబం మొత్తం కూడా అక్కడ వరకు సిపిఎం పార్టీని అంటిపెట్టుకొని సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని అటువంటి కుటుంబంలో దేవవరం పెద్దదిక్కుగా వ్యవహరిస్తూ ఓవైపు కుటుంబాన్ని చక్కబెట్టుతూనే ప్రజా పోరాటాలు కూడా తన వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. గత కొంతకాలంగా దైవవరం అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ విశ్వాస విచారని ఆమె మృతికి సిపిఎం పార్టీ తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తుందన్నారు. జెట్టి దేవవరం కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని నర్సారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారిల్లి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు చాట శ్రీనివాసరావు, స్థానిక నాయకులు సతీష్ బాబు, రాజేంద్ర, హైమావతి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు..





**-ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు..**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - రంజాన్ పండుగ సందర్భంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు గత నెలలో నెలవంక దర్శనం ఇచ్చిన తర్వాత 30 రోజులు కఠినమైన ఉపవాసాలను పటించి శుక్రవారం నెలవంక దర్శనం ఇవ్వడంతో ఉపవాస దీక్షలను విరమించి రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మసీద్ ఇమామ్ మహమ్మద్ ఫయాజ్ ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ను చదివించి రంజాన్ మాసం యొక్క గొప్పతనాన్ని ముస్లిం సోదరులకు తెలియపరిచారు. ప్రతి ముస్లిం సోదరుడు ఐదు పూటల నమాజును స్థాపించాలని అల్లహ్ చూపిన మార్గంలో జీవితాన్ని కొనసాగించాలని ఆయన తెలిపారు కుల మతాలకు తావు లేకుండా అందరితో సోదరభావంగా మెలగాలని ఆయన సూచించారు సేవా మార్గంలో నడిస్తే అల్లహ్ ప్రేమను పొందవచ్చునని ఆయన అన్నారు. ఈ ప్రత్యేక ప్రార్థనలలో షేక్ షబ్బీర్ అహ్మద్, షేక్ మస్తాన్, మైనారిటీ నాయకులు ఎండి వలీపాషా, మహమ్మద్ అబ్దుల్ జిన్నా, జనసేన మండల అధ్యక్షులు షేక్ అబ్దుల్ రహీం , మహమ్మద్ అబ్దుల్ గౌస్, సయ్యద్ రహీం, గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు ఎండి వహాబ్, షేక్ లాలు సాహెబ్, షేక్ నాజర్, భుట్టో, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యా రంగానికి మొండి చేయి

**-పిడిఎస్‌యూ జిల్లా నాయకులు గణేష్**



ఇల్లందు ఆర్ సి, సూర్య మేజర్ న్యూస్)-తెలంగాణ రాష్ట్ర ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యా రంగానికి ముందు చేయి చూపించారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు గణేష్ అన్నారు. శనివారం స్థానిక ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గణేష్ మాట్లాడారు. 2026-27 సంవత్సరం బడ్జెట్ లో విద్య రంగానికి సరిపోయేన్ని నిధులు కేటాయించలేదని అన్నారు. దీనివల్ల విద్యారంగం కుంటుబడి పోతుందని, ఇప్పటివరకు టీచర్లకి హాస్టల్స్ వర్కర్స్ కి విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు మేస్చార్జీలు పెండింగ్ లోనే ఉన్నాయని సొంత బిల్డింగ్స్ కూడా లేని పాఠశాలలు ఎన్నో ఉన్నాయని అన్నారు. విద్యార్థులకు లైబ్రరీలు కూడా లేవని, ప్లే స్కూల్ లకు ఆట వస్తువులు లేవని ఇప్పుడు కొత్తగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిధులతో "విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్" లాంటి పథకాలకు ఈ నిధులు ఎలా సరిపోతాయో ఈ ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. ఇప్పటికైనా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను, లైబ్రరీ గదులను, పర్మినెంట్ బిల్డింగులు కల్పించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్ మెంట్స్ విడుదలచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోక్షత్ సాయి, లక్ష్మి నర్సింహా, ఆయుష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీదేవి జాతర.



గుండాల,సూర్య (మేజర్ న్యూస్)-జోగ వంశీయుల ఇలవేల్పు శ్రీ లక్ష్మీదేవి జాతర ముత్తాపురం పంచాయతీ పరిధిలోని తూరుబాక గ్రామంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. రెండవ రోజు శనివారం దేవతామూర్తుల ఊరేగింపు, గంగా స్నానం, దేవత నాట్య ప్రదర్శన కార్యక్రమాలు ఆదివాసీ సాంప్రదాయాల నడుమ ఘనంగా నిర్వహించారు. నేడు ఆదివారం భక్తులు మొక్కులు చెల్లింపు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై లక్ష్మీదేవి కృపను పొందాలని జాతర నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు జోగభద్రయ్య, జోగ పోతయ్య, జోగకృష్ణ, జోగా రాంబాబు, దమ్మయ్య, పోతయ్య, రమేష్, మల్లేష్, నాగేశ్వరరావు, నరసింహారావు, ప్రభాకర్, బాబు, ఎదలపల్లి కృష్ణ, ముత్తాపురం సర్పంచ్ కల్తి రాధా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు



గుండాల,సూర్య (మేజర్ న్యూస్)-గుండాల మండల కేంద్రంతో పాటు కాచనపల్లి, మామకన్ను, తూరుబాక గ్రామాలలో ముస్లిం సోదరులు గురువారం ఘనంగా రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు కాచనపల్లి గ్రామాలలోని ఈద్గాలలో, మసీదులలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. నెల రోజులపాటు కటిక ఉపవాసాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఉండి శుక్రవారం నెలవంక కనిపించడంతో శనివారం ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు అలైబలై చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు రషీద్, సాబీర్, అబ్దుల్ నబీ, యాకూబ్, మక్బూల్, సాహెబ్, అత్తర్, మహమూద్, సుభాని, యాకూబ్, ఖదీర్, నయీమ్, పాషా, చోటు, వసీం, రోషన్, కుద్దూస్, అజ్జు,ఇస్రార్, ముజీబ్, ఖాసీం, రోషన్, షాహిద్, పప్పీ, యూసుఫ్, ఇమ్రాన్, అఫ్రోజ్, సమీర్, జావిద్, వాజిద్, అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ పర్వదినం క్రమశిక్షణ, సోదరభావానికి ప్రతీక

-భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ సంస్కృతికి అసలైన నిదర్శనం
- పండుగలు మనుషుల మధ్య ప్రేమను, ఐక్యతను పంచుతాయి
- నియోజకవర్గంలోని మసీదులు, ఈద్గాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ప్రార్థనా మందిరాల మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల కేటాయింపు
- ఖబ్రస్తాన్ల రక్షణ, అభివృద్ధి పనులు వేగవంతం చేస్తాం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
-రంజాన్ ప్రేత్యేక ప్రార్థనల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– రంజాన్ పర్వదినం క్రమశిక్షణకు, సోదరభావానికి ప్రతీక అని, ఈ పండుగ సమాజంలో శాంతిని వెల్లివిరియజేస్తుందని, రంజాన్ కేవలం ముస్లిం సోదరుల పండుగే కాకుండా సమస్త మానవాళికి ఒక సందేశమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని శనివారం నియోజకవర్గ పరిధిలోని పలు మసీదులు, ఈద్గాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఆయన, వారికి హృదయపూర్వక ఈద్ ముబారక్ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి, క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని గడపడం గొప్ప విషయమన్నారు. రంజాన్ మాసం నేర్పిన త్యాగ నిరతి, దాతృత్వం ఏడాది పొడవునా కొనసాగాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని మసీదులు, ఈద్గాలు అదేవిధంగా ఖబ్రస్తాన్ల అభివృద్ధిపై తనకు ప్రత్యేక దృష్టి ఉందని, వాటి పునర్నిర్మాణానికి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముస్లిం మైనారిటీల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ప్రభుత్వ పరంగా అందాల్సిన ఫలాలను ప్రతి పేదవాడికి చేరేలా చూస్తానని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మన దేశంలో అన్ని మతాల వారు సోదరభావంతో కలిసి ఉండాలని కోరారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, నాయకులు ముత్యాల విశ్వనాథం, పూర్ణచందర్ రావు, సాయిబాబా, యు రాహుల్, మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, అబీద్ హుస్సేన్, కార్పొరేటర్లు ఏ సాయిబాబా, విశ్వేశ్వర్ రావు, బోయిన విజయ్ కుమార్, బండి నర్సింహా, జి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ పర్వదినం నేపథ్యంలో అన్నదాన కార్యక్రమం

-తండ్రి బాటలో తనయులు, జిందా,నవాబ్....
- సుమారుగా వెయ్యి మందికి అన్నదానం ...





భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)– రంజాన్ పండుగ పర్వదినం పురస్కరించుకొని జిందా, నవాబు బ్రదర్స్ భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సుమారు వెయ్యి మందికి అన్నదానం చేశారు. శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే డా,తెల్లం వెంకట్రావు, భద్రాచలం ఏఎస్పి విక్రాంత్‌కుమార్ సింగ్, పట్టణ సీఐ నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి వారి చేతుల మీదుగా అన్నదానం చేశారు. ఇది ఇలా ఉండగా..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం పట్టణానికి చెందిన ఎండి,నవాబు, జిశీద్దా బ్రదర్స్ అందరికీ సుపరిచితులే గతంలో వారి తండ్రి రంజాన్ పండుగను పురస్కరించుకొని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రతి పండుగకు ఏదో ఒక మంచి కార్యక్రమం చేయడం తండ్రి నుండి వస్తున్న ఆనవాయితిని కొనసాగిస్తూవారు. తండ్రి బాటలోనే తనయులు పయనిస్తూ నేటి వరకు 25వ సంవత్సరం పూర్తి చేసుకున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు, డా, తెల్లం వెంకట్రావు, భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, పట్టణ సీఐ నాగరాజు మాట్లాడారు. నవాబు జిందా బ్రదర్స్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ పర్వదినశీ నేపథ్యంలో వెయ్యి మందికి అన్నదానం చేయడం అనేది చాలా మంచి పరిణామం అని ఇలాంటి మంచి పనులు జిందా నవాబ్ బ్రదర్స్ ఇంకెన్నో చేయాలని, ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా భద్రాచలం నియోజకవర్గం ముస్లిం ప్రజలకు అధికారులకు అనధికారులకు రంజాన్ పండుగ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, కవిత రమాకాంత్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన మొక్కజొన్న రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలి

- పంట నష్టంపై వ్యవసాయ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టాలి
- రైతాంగానికి భరోసా కల్పించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా





లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– వడగండ్ల వానకు దెబ్బతిన్న మొక్కజొన్న రైతులకు తక్షణమే పరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో అకాల వర్షం, వడగండ్ల వాన, ఈదురుగాలుల మొక్కజొన్న పంటలు దెబ్బతిని రైతులు నష్టపోవడంపై అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ వడగండ్ల వానకు, ఈదురుగాలులకు మండలంలో భారీ స్థాయిలో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిందని, అప్పులు చేసి సాగు చేసిన రైతులు నేడు తీవ్రంగా నష్టపోయి, దిక్కు తోచని స్థితిలో గుండె నిబ్బరం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రైతులు అనుభవిస్తున్న ఈ దయనీయ స్థితిని ప్రభుత్వం గమనించాలని కోరారు. తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు జరిగిన పంట నష్టంపై సర్వే నిర్వహించి, ప్రభుత్వానికి నివేదికలు అందించడం ద్వారా పరిహారానికి సిఫారసు చేయాలన్నారు. ప్రభుత్వం త్వరితగతిన స్పందించి పంటలు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని, వారికి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వైపరీత్యంతో అతలాకుతలమైన అన్నదాతల జీవితాల్లో వెలుగు నింపేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లా సిపిఐ ఆదేశాలమేరకు శనివారం పార్టీ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పరుపర్తి రాజు, దారా శ్రీనివాస్, కంటెం సత్యనారాయణ, శేఖర్, లక్ష్మణ్, మౌనిక, రాంబాబు,ఉమామహేశ్వరి తదితరులు క్షేత్ర స్థాయిలో మొక్కజొన్న చేలను సందర్శించి జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు.

# ఏకులపోతమ్మ తల్లి ఆలయ చైర్మన్ గా దొడ్డ నరేష్



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూ స్)– మండలపరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ఏ కులపోతమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్‌గా మరోసారి దొడ్డ నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దొడ్డ నరేష్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానన్నారు. అలాగే వచ్చే తిరునాళ్ల లోపు కళ్యాణ మండపం పూర్తి చేస్తానని తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేస్తా అన్నారు చైర్మన్ గా ఎన్నుకున్న ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుండీ పాట నిర్వహించగా రూ 3 లక్షల 20వేలకు చైర్మన్ గా ఎన్నికైన దొడ్డా నరేష్ పాడటం జరిగింది. ఆలయ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు ఏకుల పోతమ్మతల్లి భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# యంఫార్మసీ విద్యార్థినికి చేయూత

## -పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు భేష్
## -టిజిఓ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



పరమత సహనం,నిరుపేదలకు సాయం రంజాన్ పర్వదిన సందేశమని, అట్టి రంజాన్ పర్వదినం నాడు యంఫార్మసి విద్యార్థినికి చేయూత అందించిన పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అందరు ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు కోరారు.శనివారం నాడు టిఎన్జీఓ కార్యాలయం వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో యంఫార్మసి విద్యార్థిని కందిమళ్ళవైష్ణవికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూత గా అందించిన ఇరవైవేల రూపాయల చెక్కును ఏలూరి శ్రీనివాసరావు అందజేశారు.ట్రస్ట్ చేయూత సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఏలూరి శ్రీనివాసరావు కోరారు. ముదిగొండ మండలం కమలాపురం గ్రామానికి చెందిన కందిమళ్ళవీరాస్వామి, ఉషారాణి దంపతుల కుమార్తె అయిన వైష్ణవి ఉన్నత విద్యకు తల్లిదండ్రులు అభ్యర్ధన మేరకు చేయూత అందించాలని తీసుకున్న నిర్ణయం మేరకు ఈరోజు చెక్కుద్వారా అందించామని ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య తెలిపారు .ఈకార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టీజీఓ జిల్లా ప్రధానకార్యదర్శి మోదుగువేలాద్రి, టీఎన్జీఓ జిల్లా నాయకులు సూరంపల్లి రాంబాబు,తాళ్ళూరి శ్రీకాంత్, కోటగిరి రుక్మారావు, విద్యార్థిని తల్లి కందిమళ్ళ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా గ్రామంలో సెమియాలు పంపిణీ

## చేసిన మాజీ ఆర్మీ జవాన్

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...**



ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం కాచిరాజు గూడెం బూరాన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం గ్రామానికి చెందిన మాజీ ఆర్మీ జవాన్ షేక్.మదార్ రంజాన్ పండుగను పురస్కరించుకుని గ్రామంలో ఉన్న మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.తర్వాత కులమతాలకు అతీతంగా హిందూ, ముస్లిం భాయ్,భాయ్ అంటూ ఔన్నత్యాన్ని తెలుపుతూ ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.తర్వాత గ్రామ ప్రజలకు సెమియా పంపిణీ చేశారు.ఇందుకు గ్రామ ప్రజలు మదార్ కు హర్షం వ్యక్త చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# రంజాన్ పర్వదినం సందర్బంగా పలువురికి శుభాకాంక్షలు

## -తెలిపిన బీఆర్ఎస్ నాయకులు..

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**





ముస్లింలకు అతి పవిత్రమైన పర్వదినంగా జరుపుకునే పండగ రంజాన్.. 30రోజులు పాటు కఠోర దీక్షతో ఉపవాసాలు ఆచరించి జరుపుకునే పండగ రంజాన్..ఈరోజు రంజాన్ పండగ సందర్భంగా డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బుల్,మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్,నాయకులు నజీముద్దీన్,ప్రచార కార్యదర్శి షకీనా,యూత్ నాయకులు తౌసిఫ్, నాయకులు ఖయ్యూమ్,అహ్మద్ అలీ,అమన్,తదితరుల ఇళ్లకు వెళ్ళి కలిసి బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు .కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, శీలంశెట్టి వీరభద్రం, నగర యూత్ అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్,యూత్ నాయకులు మాటేటి కిరణ్, మోరంపూడి సాయి పాల్గొన్నారు.











# తోటి కార్మికునికి ఆర్థిక సహాయం అందజేత!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని పింజరమడుగు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు పోతుల సర్వయ్య అనారోగ్యంతో మృతి చెందగా తోటి తోటి కార్మికులు ఎనిమిది వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తూ చనిపోయిన కార్మికులకు ప్రభుత్వ ఎక్స్గ్రేసియా చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు మేకల మల్లికార్జునరావు. బోడ వెంకటేష్. వెంకటేశ్వర్లు. మంగీలాల్ .జరపల రాందాస్. రాంబాబు. వీరన్న. పుల్లూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో రానున్న రోజులో బిజెపిదే విజయం!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దిందయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్ష మహా అభియాన్ కార్యక్రమం ను కామేపల్లి మండలం కేంద్రం లో రెండు రోజుల కార్యక్రమం ను నిర్వహించు కోవడం జరిగింది దీనిలో దేశ భక్తి కార్యకర్త లక్షణాలు బుత్ స్థాయి కార్యకర్తల బలోపేతం తో పాటు వ్యక్తి నిర్మాణం జాతీయపునారనిర్మాణం బీజేపీ చరిత్ర వికాసం తదితర అంశాల మీద ఏడు కాలంశాల తో శిక్షణ ను ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు ఝూర్పల రామారావు జిల్లా అధ్యక్షులు బై రెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లా నాయకులు బలగాని గోపి కృష్ణ మురళి గారు పినపాక నియోజకవర్గం పోటీ చేసిన అభ్యర్థి బాలరాజు పొన్నం బిక్షపతి శిక్షణ తరగతులు జిల్లా కన్వీనర్ భోగి కృష్ణ జిల్లా కౌన్సిల్ మెంబెర్ పోలూరి రామచంద్రయ్య జిల్లా నాయకులు జాలే శ్రీను రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్ భాగం రంగారావు మండల కమిటీ సభ్యులు బుత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# భిన్నత్వంలో ఏకత్వం నా భారతదేశం....

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**





భిన్నత్వంలో ఏకత్వం నా భారతదేశం. అని చాటిన రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఖమ్మం రూరల్ మండలం కాచిరాజు గూడెం గ్రామంలో రంజాన్ పర్వదిన సందర్భంగా గ్రామంలో గ్రామస్తులు అందరికీ సేమ్యా షీర్ ఖుర్మా లతో కాచిరాజుగూడెం గ్రామములో రంజాన్ పండుగ వాతావరణం నెలకొంది గ్రామ సెంటర్లో టెంట్లు, షామియానాలు సేమ్యా తీపి ఊరందరికీ రుచి చూపించారు లోగా పల్లెలు కులమతాలకు అతీతంగా ఒకరి మతం మరొక మతం వారూ కలసి ఊళ్ళోని వారూ అందరు సొంత పండగల చేసుకునేవారు. నేడు కాశిరాజు గూడెంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక శ్రేణులు నాటి రోజులను గుర్తుకు తెచ్చారని గ్రామంలో అని గ్రామస్తులు పేర్కొనడం జరిగింది కులమత బేధాలు లేకుండా మనమంతా ఒకటే అని చెబు తున్న కాసిరాజు గూడెం రాజ్యాంగ పరిరక్షణ వేదిక. అధ్యక్షులు షేక్ సైదులుకార్యదర్శి చాంద్ .జానీ భాష మరియు షేక్ సైదులు పాషా రిటైర్డ్ ఆర్మీ మధార్ సాహెబ్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చి గ్రామస్తుల అందరికీ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు ఈద్ ముబారక్. అని తెలియజేశారు ""భిన్నత్వంలో ఏకత్వంనా భారతదేశం" ". అదే అంబేద్కర్ ఆశించిన భారతావని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ కార్యక్రమం నిర్వాహకులను అభినందించారు.

# రామాపురంలో ఘనంగా పవిత్ర రంజాన్ ప్రార్ధనలు

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**

రంజాన్ పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని రామాపురం గ్రామంలోని మసీదులో మండల ట్రెజరర్ షేక్ నాగుల మీరా గ్రామ మసీద్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఫకీర్ సాహెబ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ ప్రత్యేక ప్రార్ధనల లో పాల్గొన్నారు.ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ మౌలానా ముజాహిద్ షేక్ హుస్సేన్ సాహెబ్ స్ఫూర్తితో ముస్లిం సోదరులు ఐక్యత చాటారన్నారు.ఈ పవిత్రమైన ఈద్ పర్వదిన సందర్భంగా అల్లా తఆలా ప్రజలందరికీ మంచి ఆరోగ్యాన్ని సుఖశాంతిని, ఆనందాన్ని మరియు సమృద్ధిని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు వారు తెలిపారు.మనం చేసే ప్రార్ధనలు పనులు అల్లా స్వీకరించి మన జీవితాల్లో మంచి శుభాలు ఆశీర్వాదాలు నింపాలని, ప్రతి ఒక్కరిలో ప్రేమ ఐక్యత దయ,కరుణ ఎల్లప్పుడూ నిండి ఉండాలన్నారు.ఐక్యతగా కులమత బేధాలు లేకుండా అన్నీ మతాలు తో కలిసికట్టుగా సంతోషంగా కలిసిమెలిసి ఉండాలని ప్రార్ధనలు చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా ఎర్రుపాలెం,బనిగండ్లపాడు,భీమవరం,మీనవోలు, మామునూరు,



కాచవరం, మసీదులలో ముస్లిం సోదరులు తెల్లవారు జామునుండే ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నా రు.ఈ పవిత్రమైన రంజాన్ నమాజ్ లో షేక్ ఇస్మాయిల్,షేక్ మస్తాన్వలి,షేక్ సాభషా,బాజీ,భాష,ఎండి గౌసుద్దీన్,ముస్లిం ఐక సంఘం ఎర్రుపాలెం మండల ట్రెజరీ షేక్ నాగుల్ మీరా,గ్రామ మసీదు వైస్ ప్రెసిడెంట్ ఫకీర్ సాహెబ్,మసీదు కమిటీ సభ్యులు షేక్ పెద్ద నాగులు మీరా,చిన్న నాగులు మీరా,హుస్సేన్ సాహెబ్,రహమతుల్లా, గ్రామ సభ్యులు పఠాన్ మస్తాన్ వలి, సుభాని,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోటమైసమ్మ తల్లి దేవాలయంలో ఏకాదశ రుద్రాభిషేక మహాపూజలు...

**-సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి పవిత్ర బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీ భ్రమరాంబ సమేత రామలింగేశ్వర స్వామి**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి 21ఊ సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోట మైసమ్మతల్లి దేవాలయంలో అమ్మవారి పవిత్ర బ్రహ్మోత్స వాలలో భాగంగా శనివారం శ్రీ భ్రమరాంబ సమేత రామలి ంగేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక పూ జలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకుడు కొత్తలంక కైలాస శర్మ ఆధ్వర్యంలో కొత్తగూడెంనకు చెందిన కృష్ణ యజుర్వేద పండితులు బ్రహ్మశ్రీ కొడమంచిలి పణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతకాల మండప పూజ లు, అమ్మవారికి నవ కలశ స్థపనము, జల బిందెల అబి, షేకము, మహిళల సామూహిక కుంకుమార్చన,వేద పారాయణ, మహావిద్యా పారాయణ,పవిత్రంగా



హోమములు,శ్రీ మహాకాళి, మహా లక్ష్మి,మహా సరస్వతి,శ్రీ మహా త్రిపుర సుందరి బ్రహ్మవిద్య మంత్ర హో మం వంటి పూజలు జరిపారు. కోటమైసమ్మతల్లి దేవాలయంలో ఏకాదశ రుద్రాభిషేక పూజలుమణుగూరుకు చెందిన సామాజికవేత్త జక్కుల రామకోటేశ్వరరావు,సర్కిల్ ఇన్స్పెక్టర్ జక్కుల శంకర్‌రావు, జక్కుల వెంకటగిరి,కృష్ణారావు బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు అన్నప్రసా దాన్ని అందజేశారు.ఈ కార్యక్రమాలలో కోటమైసమ్మ ఆలయ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, కార్యనిర్వాహణాధికారి కె.వేణుగోపాల చార్యులు,దేవాదాయ శాఖ అధికారులు పగడాల మోహన్ కృష్ణ,పర్స సాయి అన్న ప్రసాద కార్యక్రమ నిర్వహణ కన్వీనర్ తాటిపల్లి సుబ్బారావు ,ఏలుగురు మధు బాబు,సైఫా రాజశేఖర్, గందె సురేశ్,చందా చక్రధర్,నూక ఆనందరావు ,అర్వపల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ స్థల పరిశీలన చేసిన సర్పంచ్, ఎఫ్ డి ఓ

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని జమలాపురం గ్రామానికి నూతనంగా మంజూరైన 11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ స్థలాన్ని శనివారం గ్రామ సర్పంచ్ తుళ్లూరు నిర్మల కుమారి, ఖమ్మం ఫారెస్ట్ డివిజన్ అధికారి కృష్ణ ప్రసాద్ తో కలిసి పరిశీలించారు.ఇట్టి స్థలంలో సబ్ స్టేషన్ నిర్మించడం వల్ల కలిగే ప్రయోజనాలను సర్పంచ్,ఎఫ్.డి ఓ కు వివరించారు.ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క కృషితో జమలాపురానికి మంజూరైన 33/కె.వి11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం మంజూరయింది.విద్యుత్ ఉప కేంద్రాన్ని



అటవీ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఏకో టూరిజం పార్కు నిర్మిస్తున్న స్థలం ప్రక్కన నిర్మించాలని పంచాయతీ తీర్మానం చేసి స్థలమును సదును చేయటం జరిగింది.అటవీశాఖ తమ భూమికి చుట్టూ బౌండరీ లైన్ ఏర్పాటు చేసుకోగా మిగిలిన బయట ప్రాంతంలో ఉన్న స్థలంలో విద్యుత్ సబ్స్టేషన్ నిర్మించుకునేందుకు గ్రామపంచాయతీ ఏకగ్రీవ తీర్మానం చేశారు.అట్టి స్థలమును గ్రామ సర్పంచ్ నిర్మల కుమారి ఫారెస్ట్ డివిజన్ అధికారి కృష్ణ ప్రసాద్ తో కలసి శనివారం పరిశీలించి స్థలమునకు ఎటువంటి అభ్యంతరాలు లేకుండా విద్యుత్ సబ్ స్టేషన్ కు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ సురేష్ కుమార్,ఎఫ్ బిఓ సత్య కృష్ణ,లింగేశ్వర్,లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో ఘనంగా రంజాన్ వేడుకలు







**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 21 :**

రంజాన్ పండుగ ను కల్లూరులో శనివారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు లోని ఈద్గాహలో ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం ఒకరి నొకరు ఆలి ంగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పం డుగ సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టా అజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, కనపర్తి రాజ్ కుమార్ పలు ముస్లిం కుటుంబాలను, ప్రముఖులను కలుసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు ను, 12వ వార్డ్ కౌన్సిలర్ ఇస్మాయిల్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు గుండ్ల పుల్లారావు గుండ్ల పుల్లారావు, కనపర్తి శ్యామల రాజ్ కుమార్, దాసరి సుధారాణి, యాస నాగమణి శ్రీకాంత్, దార్ల లక్ష్మి, నరసింహారావు, కిష్టం శెట్టి లక్ష్మీ, కొండలరావు, ఉబ్బన రాంబాబు, కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన శ్రీనివాసరావు, నరసింహారావు బిఆర్ఎస్ నాయకులు మేకల కృష్ణ, బానోతు బాలు, బానోతు కృష్ణ, సిహెచ్ కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ఆత్మస్ఫూర్తి - ఐక్యత, సేవ, రాజ్యాంగ విలువల పథం

**-: సయ్యద్ సాదిక్ అలీ**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ మార్చి 20:**



పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ నెల భక్తి, నియమం, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.రంజాన్ ద్వారా మనిషిలో సహనం, కరుణ, పరస్పర గౌరవం పెంపొందుతాయని ఆయన తెలిపారు. ఈ పవిత్ర మాసం సమాజంలో ఐక్యతను బలపరచి, సోదరభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ప్రేమ, గౌరవం, సేవ వంటి విలువలు మన జీవితంలో నిలిచేలా చేయాలని సూచించారు. సమాజంలో బలహీన వర్గాలకు అండగా నిలవడం, దానం, సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. యువత సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగి, మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగ విలువలు అయిన సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వాన్ని కాపాడటం ప్రతి పౌరుడి కర్తవ్యం అని స్పష్టం చేశారు. చివరిగా ఈ రంజాన్ ప్రతి ఇంట ఆనందం, ఆరోగ్యం, శాంతి, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తూ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 22 మార్చ్ 2026

## పెనుబల్లి జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

రంజాన్ సందర్భంగా పెనుబల్లి మండలంలో ముస్లిం సోదరులు ఈదుల్ ఫితర్ వేడుకలను ఘనంగ నిర్వహించారు. సత్యనిష్ట, దానధర్మాలు, ధర్మాచరణ ఉపవాస దీక్షలతో ఈ పవిత్ర రంజాన్ మాసం ముగించుకుని ఈద్-ఉల్-ఫితర్ భక్తిశ్రద్ధలతో మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెనుబల్లి కేంద్రంలోని జామియా మసీదులో తెల్లవారుజామున ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆలింగనాలతో ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

## అన్ని మతాలు సోదర భావంతో ఉండాలి...

### -గౌస్ పాషాకి శాలువా కప్పి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అజ్మీర వీరన్న..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణిటకారేపల్లి మార్చి21ఊసింగరేణి మండల పరిధిలోని పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మండల ప్రధాన కార్యదర్శి గిరిజన నాయకుడు అజ్మీర వీరన్న.శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గుట్టకింద గుంపు పంచాయతీకి చెందిన మాజీ మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ గౌస్ పాషా కు మండల నాయకులు,విలేకరులు, యువకులు కలసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు వాంకుడొత్ నరేష్, మర్శకట్ల రోశయ్య, భూక్య రాంకిషోర్, బాణోత్ కోటి, గుగులోత్ హారు, వాంకుడొత్ విజయ్, మాలోత్ రజనీకాంత్, బాణోత్ చక్రం(వీరన్న), జర్పుల చందర్, జర్నలిస్టు ధరవత్ చందు, పచ్చిపాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా డిప్యూటీ మేయర్ నివాసంలో శుభాకాంక్షలు తెలిపిన మేయర్



ఖమ్మం టౌన్ సూర్యన్యూస్

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలోని శ్రీరామ్ హిల్స్‌నందు డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్ గారి నివాసంలో శుభాకాంక్షల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ పునుకొల్లు నీరజ గారు హాజరై డిప్యూటీ మేయర్ దంపతులకు నూతన వస్త్రాలు అందజేసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో శాంతి, సౌహార్దం నెలకొల్పే ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డ్రా.తుమ్మల యుగంధర్, కార్పొరేటర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## జానీ అన్న మీ సేమియా విందు బాగుంది

### - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి కితాబు







ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎదులాపురం మున్సిపాలిటీలోని మద్దులపల్లి గ్రామంలో అక్కడి సిపిఐ పార్టీ నాయకుడు షేక్ జానీ మియా తన నివాసం వద్ద సేమియా విందును శనివారం ఏర్పాటు చేశాడు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జానీ మియాను అలింగనం చేసుకుని, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జానీ మియా రంజాన్ సూచికగా స్వీట్ తినిపించాడు. అనంతరం సేమియా విందును ఏర్పాటు చేయగా దయాకర్ రెడ్డి సేవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా మీరు ఏర్పాటు చేసిన సేమియా విందు ఎంతో అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. తొలుత అక్కడి ఈద్గా వద్ద ముస్లింలు ప్రార్థనలు చేస్తుండగా దయాకర్ రెడ్డి వారిని కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎదులాపురం మున్సిపాలిటీ చైర్పర్సన్ పోకబత్తిని అనిత వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ కౌన్సిలర్లు దండి రంగారావు, ఇనుప రాంబాబు, కృష్ణకుమారి, కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు నల్లపు నేని వెంకటేశ్వర్లు గొడ్డు గొర్ల గురునారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సేవలకు గుర్తింపుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్,ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు

### -దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని బ్రతుకుతున్న..పగడాల మంజుల



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణిటకారేపల్లి మార్చి21ఊ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న దగ్గర నుండి అహర్నిశ లు ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడంలో మండలం జిల్లా స్థాయిలో మంచి పేరు సాధించుకున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలుగా నియమించడం కూడా ఆనందపవలసిన విషయం. సింగరేణి గ్రామము నుండి జిల్లా స్థాయికి ఎదిగిన అలుపెరగని పగడాల మంజుల. కాంగ్రెస్ పార్టీని చేపట్టిన పగడాల మంజుల కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న సీనియర్ నాయకురాలు,మహిళా శక్తికి నిదర్శనం పగడాల మంజుల ఆమె యొక్క నిబద్ధతను,పార్టీ పట్ల ఆమెకున్న అంకితభావాన్ని గుర్తించిన అధిష్టానం, ఆమెను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలిగా నియమిస్తూ కీలక బాధ్యతలు అప్పగించింది.ఈ శుభసందర్భాన్ని పురస్కరించుకుని, సింగరేణి మండల సర్పంచుల సంఘం తరపున ఆమెకు హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.నిరంతర ప్రజా సేవే ఆమె లక్ష్యం.మంజుల తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నా,ఎప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందు వరుసలో నిలిచారు.మహిళా నాయకురాలిగా ఆమె సాధించిన విజయాలు, పార్టీ కోసం ఆమె చేసిన కృషి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంతో స్ఫూర్తిదాయకం.?సింగరేణి మండల పరిధిలో అభివృద్ధి పనులకు,స్థానిక సమస్యల పరిష్కారానికి మంజుల ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తున్నారు. ఆమె జిల్లా స్థాయి పదవిని అధిరోహించడం పట్ల సర్పంచుల సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.పగడాల మంజులకి జిల్లా ఉపాధ్యక్షురాలిగా పదవి రావడం మాకెంతో సంతోషా న్ని ఇచ్చింది. ఆమె నియామకం ద్వారా పార్టీ మరింత బలపడటమే కాకుండా, క్షేత్రస్థాయిలో సర్పంచులకు, ప్రజా ప్రతినిధులకు మరింత భరోసా లభిస్తుందని మేము నమ్ముతున్నాము.ఆమె నాయకత్వంలో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాము."భవిష్యత్తు ప్రస్థానంకొత్త బాధ్యతలను స్వీకరించిన మంజులకి, రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో మరిన్ని విజయాలు దక్కాలని, ఆమె నాయకత్వంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలని కోరుకుందా సర్పంచుల సంఘం భూక్య రంజిత్.

## శ్రీ వేంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ





ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో శనివారం దాతల సహకారంతో ప్రతి రోజూ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు బొబ్బ కృష్ణ ప్రసాద్,ఎల్వి నారాయణరెడ్డి తెలిపారు జమలాపురం గ్రామానికి చెందిన లక్కిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి- సరోజిని దంపతుల మనుమరాలు, శివకుమార్ రెడ్డి-స్రవంతి దంపతుల కుమార్తె లక్ష్మీ శాన్విక పుట్టినరోజు సందర్భంగా తమ్ముడు శ్రాయన్ రెడ్డి ల వితరణతో అన్నప్రసాదా ని నిర్వహించినట్లు తెలిపారు.దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ప్రతి రోజూ వారి పేరు మీద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహిస్తా మని సేవా సమితి సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఈ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి రోజూ అన్నం గోవిందం దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నదానం చేయటం వల్ల ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వారి కుటుంబాలపై వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల కుమారి, గౌరవ అధ్యక్షురాలు కొడాలి విజయ లక్ష్మి దేవి,ఉపాధ్యక్షురాలు గిరిజా లక్ష్మి, యిమ్మిడి ఈశ్వర్ చంద్ర విద్యసాగర్,సహాయ కార్యదర్శి చింతా కిషోర్, కోశాధికారి వీరమాచనేని వెంకటకృష్ణ, కాకుమాను లీలాకృష్ణ,మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి, భక్తులు,శ్రీ వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఈద్ ఉల్ ఫితర్ పండుగ

**-ఈద్గాహ్ లొ ప్రత్యేకత నమాజ్ జరుపుకున్న ముస్లిం సోదరులు**
**-భక్తి,దానం,దయ,ఐక్యతకు నిదర్శనమే రంజాన్ ప్రత్యేకతని తెలిపిన మత పెద్దలు**



**జూలూరుపాడు సూర్య(మేజర్ న్యూస్)-**
ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగల్లో ఈద్ ఉల్ ఫితర్ ఒకటి. నెలరోజుల పాటు జరిగే ఉపవాసాల పర్వమైన రంజాన్ ముగింపును సూచిస్తూ ఈ పండుగ వస్తుంది.దీన్ని పేదల పండుగ గా కూడా పిలుస్తారు.శనివారం మండల కేంద్రం లొని ఈద్గాహ్ లొ ముస్లిం సోదరులు రంజాన్ ప్రత్యేక నమాజ్ లొ పాల్గొ న్నారు.మత పెద్దలు అహతీశమ్,ఖాలీలుల్ రహమాన్ రంజాన్ పండుగ యొక్క ప్రాధాన్యతను సోదరులకు వివరించారు.రంజాన్ నెలలో పేదల పట్ల దయ,దాన,ఐక్యత చాటేలా ఉదయం నుండి సాయంత్రం వరకు కఠినమైన ఉపవాసం ఉండటం ద్వారా మనసును,శరీరాన్ని పవిత్రం చేసుకుంటారని,ఈ సమయంలో ప్రార్థనలు, దానం,సహనం వంటి విలువలకు పెద్దపీట వేస్తారని తెలిపారు.ఈద్ (పండుగ)రోజున ఉపవాస సాధనకు ముగింపు పలుకుతూ అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుతారని, ఈద్ నమాజ్ కంటే ముందు జకాత్ అల్ ఫితర్ (దానం)ఈ పండుగలో ముఖ్యమైన ఆచారమని,జకాత్ అల్ ఫితర్ ఇది పేదవారికి ఇవ్వాల్సిన తప్పనిసరి దానం నియామమని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ శక్తి మేరకు పేదలకు సహాయం





చేయడం ద్వారా సమాజంలో సమానత్వం పెంపొందుతుందని, పేదలు ఎవ్వరూ ఆకలితో ఉండకుండా చూసే భావన ఇందులో దాగి ఉందని వివరించారు.మత ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణలు, సంప్రదాయాలను పాటిస్తూ నడుచుకో వాలని సోదరులకు తెలిపారు. అనం తరం ముస్లిం సోదరులతో సామూహిక నమాజును జరిపించారు.సంప్రదాయ వంటకాలు ఈద్ సందర్భంగా ఇంటింటా ప్రత్యేక వంటకాలు ముఖ్యంగా షీర్ ఖుర్మా (సేమియా పాయసం), బిర్యానీ, కబాబ్‌లు వంటి వంటకాలు కుటుంబ సభ్యులు బంధువులు ,స్నేహితులతో పంచుకుని రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకు న్నారు.ఈద్గా వద్ద పండుగ నమాజ్ జరిపేందుకు జూలూరుపాడు జామా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసారు.

## నార్మెట్టులో జరిగే రైతు ఉత్సవాలలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -**
సిద్దిపేట నియోజకవర్గం లోని నార్మెట్టు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు ఉత్సవాల కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. గత రెండు రోజుల నుంచి జరుగుతున్న రైతు ఉత్సవాల కార్యక్రమానికి పైడి శనివారం బయలుదేరి వెళ్లారు. ఈ క్రమంలోనే నేడు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులను ప్రభుత్వం ఈ కార్యక్రమంలో ప్రారంభించడం పట్ల మాజీ జెడ్పిటిసి పైడి రైతుల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జరుగుతున్న రైతు ఉత్సవాల కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు తో పాటు పామాయిల్ రైతులు కాసాని నాగప్రసాద్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు,ఎర్రా వసంతరావు, శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# ప్రార్థనల్లో పాల్గొన్న ఆర్ పి వి అధినేత సయ్యద్ సాదిక్ అలీ....

**-ఖమ్మం పట్టణ 3 టౌన్‌లో ని ఈద్గా మైదానంలో**



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**
ఈద్-ఉల్-ఫితర్ ఫితర్ ప్రార్థనలు ఈద్గా మైదానంలో జరిగాయి ఈ ప్రార్థనల్లో ఖమ్మం పట్టణం మరియు పరిసరాల్లో ఉన్న నాలుగు మండలాల ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు హాఫిజ్.మహమ్మద్ సర్ధ రజ ఇమామ్ ఖాతీబ్ ప్రార్థనలు చేయించారు అలాగే ప్రపంచ మానవాళి శాంతి సౌభ్రాతృత్వంతో వర్థిల్లాలని ప్రపంచశాంతి వర్థిల్లునప్పుడే ప్రపంచ మానవులు సుఖశాంతులతో ఉండాలని ఇరాన్ యుద్ధం త్వరగా ముగియాలని మానవ వినాశనం కాకుండా ఉండాలని ప్రత్యేకంగా దువా చేయడం అయినది అలాగే మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహి వసల్లం వారు బోధనలను పాటించి తోటి మానవులతో



సహృద్భావ వాతావరణంలో మెలగాలని అప్పుడే అసలైన మానవ జీవితానికి పరమార్థం లభిస్తుందని తెలిపారు ఆర్పివి అధినేత సయ్యద్ సాదిక్ అలీ హాఫీజ్ మహమ్మద్ సర్ధా రజా.ఇమామ్ ఖత్తిబ్ గౌస్ సికిందర్ లను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సాదిక్ అలీ మాట్లాడుతూ మానవులంతా ఒక్కటే హంసబ్ ఏకై నినా అనే నినాదం ముందుకు తీసుకెళ్తూ వెళ్లాలని కోరారు అలాగే ఈద్గా మైదానాన్ని ప్రార్థనలకు అనుకూలంగా అందించిన మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బందికి కాజా సికిందర్ మరియు గౌస్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు

## ఇది మోసపూరిత బడ్జెట్...

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026- 27 వార్షిక బడ్జెట్ మోసపూరితంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు ఆరోపించారు. శనివారం ఆయన విలేక రుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకోవడానికి పంచుకోవడానికి మాత్రమే బడ్జెట్ను ఉపయోగిస్తుందని, ఇది ప్రజల ప్రయోజనాలు పూర్తిగా విస్మరించిందని, ఈ బడ్జెట్ తో ప్రయోజనం లేదని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉందని విమర్శించారు. 2023 ఎన్నికల ప్రచారంలో 6 గ్యారంటీలు అంటూ మోసపూరితమైన 420 హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, ఇచ్చిన హామీలలో పూర్తిస్థాయిలో ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, అధికారం చేపట్టిన తర్వాత నిరుపేద ప్రజల ఇల్లులు పడగొట్టడం తప్ప, ప్రజా సంక్షేమం చేసింది ఏమీ లేదని తీవ్రస్థాయిలో ఆయన విమర్శించారు.

# నిస్వార్థ సేవకులు- ఈ దంపతులు

**-ఎందరో అభాగ్యులకు అండగా**
**-వికలాంగులకు చేయూతగా**
**-సమాజ సేవలో చెరగని సంతకంలా!**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
నిస్వార్థ సమాజ సేవలో ఆ దంపతుల రూటే సెపరేట్..వారు ఒక్కసారి మాట ఇచ్చారంటే అంతే..సొంతంగా ఎంత ఖర్చైనా పర్లేదు.. తమ గ్రామ ప్రజల కోసం ఎంత ఖర్చు అయినా చేసి తీరాల్సిందే అని పంతం పడతారు..విశ్వసనీయత,మాట తప్పడం,మడమ తిప్పడం అంటూ కబుర్లు చెప్పడం కాదు..నిజంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ.. ప్రజల విశ్వాసం చూరగొనడంలో ఆ దంపతులకు సరిలేరు.. తమ సేవాగుణంతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారు.ఓట్ల కోసం ప్రజలకు వల్లమాలిన హామీలు ఇస్తూ.. తీరా గెలిచిన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి,ప్రజలను గాలికి వదిలేస్తూ తమ రాజకీయ పబ్బం గడుపుకునే నాయకులు ఉన్న ఈ కాలంలో రాజకీయాలకు అతీతంగా,పదవుల్లో ఉన్నా లేకున్నా.. ప్రతి నిత్యం తమ గ్రామంలో ఉన్న ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ..సొంత డబ్బులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం.. అభ్యాగ్యులకు అండగా నిలబడుతూ తమ కుటుంబ పెద్దల పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిస్వార్థ ప్రజాసేవకులుగా కుర్నవల్లి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారు ఎక్కిరాల బజారు-తిరుపతమ్మ దంపతులు.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచార సమయంలో కుర్నవల్లి గ్రామంలో గత 54 సంవత్సరాలుగా పుట్టుకతో వచ్చిన వైకల్యంతో తన పనులు కూడా తాను చేసుకోవడానికి కష్ట పడుతున్న యలమందల వెంకటేశ్వర్లు అనే వికలాంగుడిని చూసి చలించిన ఆ దంపతులు దివ్యాంగుడికి భరోసాగా నిలిచి మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.వారికి తమ సొంత



డబ్బులతో ట్రై సైకిల్ కొని ఇస్తామని,జీవనోపాధికి తగిన సాయం చేస్తామని మాట ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం శనివారం తమ సొంత గ్రామం కుర్నవల్లి లో బ్యాటరీ సహకారముతో నడిచే ట్రై సైకిళ్ ను ఉచితంగా అందించి మరోసారి తమ పెద్దమనసును చాటుకున్నారు. వారికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ఆయనకు భరోసా ఇచ్చారు.మాట తప్పి,మడమ తిప్పే నాయకులను చూస్తున్న ఈ కాలంలో మాట ఇచ్చి,నెరవేర్చిన నిఖార్సైన దంపతులుగా కుర్నవల్లి ప్రజల గుండెల్లో చెరగని సంతకంలా.. తమదైన ముద్ర వేస్తున్న బజారు- తిరుపతమ్మ దంపతులను గ్రామ ప్రజలు హ్యాట్సాఫ్ చెప్తున్నారు.

# విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదు

**– బుటారి రాజు టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు..**
**-ఉపాధ్యాయ విద్యార్థి సంఘాలు విద్యా పరిరక్షణ కమిటీ 20% డిమాండ్..**
**-తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ 18% సిఫారసు..**
**-ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ 15% హామీ..**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)- విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని పదే పదే చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం కంటే సుమారు 0.6% నిధులు పెంచి ప్రస్తుత బడ్జెట్లో 8.22% మాత్రమే కేటాయించి రాష్ట్ర ప్రజలను విద్యాభిమానులను నిరాశపరచందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు అన్నారు. భద్రాచలం టిపిటిఎఫ్ కార్యాలయంలో జరిగిన భద్రాచలం ప్రాంత జిల్లా కమిటీ సభ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... అరకొరగా విద్యారంగానికి నిధులు కేటాయించడం వలన పాఠశాలలలో కనీస సౌకర్యాలు కొరవడం తగినంత మంది ఉపాధ్యాయులను నియమించకపోవడం కారణంగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పడిపోవడంతో పాటు విద్యా ప్రమాణాలు క్షీణిస్తున్నాయని అందు కారణంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారని అన్నారు. మార్చి 2024 నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షనరీ ప్రయోజనాలు ఉపాధ్యాయుల వివిధ రకాల ఆర్థిక బిల్లుల విడుదల కాంట్రాక్టు టీచర్స్ ను రెగ్యులర్ చేయడం నూతన పిఆర్సికి బడ్జెట్ కేటాయింపు లాంటి విషయాలపై బడ్జెట్లో కేటాయింపులు లేదా ప్రకటనలు చేయకపోవడం వలన ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఆర్థిక ఆందోళనలకు గురి అవుతున్నారని అన్నారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి 20% బడ్జెట్ అనివార్యమని విద్యారంగ కేటాయింపులపై ప్రభుత్వం పునః పరిశీలన చేయవలసిన అవసరం ఉన్నదని బుటారి రాజు డిమాండ్ చేశారు. బడ్జెట్లో విద్యారంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఉపాధ్యాయుల రిటైర్డ్ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఫిట్మెంట్ ప్రకటించి పిఆర్సి ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన ప్రదర్శనలు చేస్తున్నట్లు బుటారి రాజు తెలిపారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు రాష్ట్ర అకాడమిక్ సెల్ సభ్యులు మునిగడప రామాచారి జిల్లా కమిటీ సభ్యులు తాటి సత్తిబాబు సాగబోయిన కృష్ణబాబు పాయం కృష్ణయ్యలు పాల్గొన్నారు.

# రంజాన్ ఉపవాసాల లక్ష్యం నెరవేరుతుంది

**-మళ్లీ రంజాన్ మాసం వచ్చేవరకు దైవభీతితోనే గడపాలి**
**– జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షుడు జహంగీర్ షరీఫ్**





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – గడిచిన రంజాన్ మాసంలో ఉపవాసాల ద్వారా దైవ భీతితో గడిపినట్లుగానే మళ్లీ రంజాన్ మాసం వచ్చేవరకు దైవభీతితో గడిపినపుడే ఈ రంజాన్ ఉపవాసాల లక్ష్యం నెరవేరుతుందని జమాతే ఇస్లామీ హింద్ కొత్తగూడెం అధ్యక్షుడు జహంగీర్ షరీఫ్ అన్నారు. శనివారం ఈద్గా మైదానంలో జరిగిన రంజాన్ ఈదుల్ ఫితర్ నమాజ్ సందర్భంగా ఆయన మాట్లాడారు. అయితే ఎంతో నిష్టతో పవిత్రంగా 30 రోజులు ఉపవాసాలు నమాజులు ఆచరించిన ప్రతి ఒక్కరు రాబోయే 11 నెలల కొరకు దైవం కల్పించిన శిక్షణ గా భావించి అదే దైవ మార్గం లో నడవాలని సూచించారు.ఈ మాసంలో ఆకలి దప్పుల బాధను ఎలాగైతే అనుభవించామో ఏడాది పొడవునా పేదవారి ఆకలిని అలాగే గుర్తెరిగి అవసరార్థులకు ఆహార పానీయాలు సమకూర్చాలని, అదేవిధంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదసాధలకు మందులు, అనారోగ్యసమస్యల చికిత్సకు అవసరమైన ఏర్పాటు కల్పించాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఐదు పూటలా నమాజును క్రమం తప్పకుండా ఆచరించారన్నారు. మిగతా 11 నెలలు కూడా అదే విధంగా ఆచరించాలని కోరారు. రంజాన్ మాసం మనకు కల్పించినటువంటి దైవభీతి పరోపకారం పేద సాధన హక్కుల పట్ల మన యొక్క బాధ్యతని తెలిపినదో మనం క్రమం తప్పకుండా వారి హక్కులకి భరోసా కల్పించాలన్నారు. కాగా అప్పుడే దైవం మనకు మన అంతిమ లక్ష్యమైన స్వర్గానికి అర్హతను ప్రసాదిస్తాడని అన్నారు. ముఖ్యంగా దేశానికి వెన్నెముక అయినటువంటి యువత అనవసర కాలయాపన కాకుండా సోమరుతనం వదిలి ఆదర్శవంతమైన జీవితానికి బాటలు వేయాలని పేర్కొన్నారు. అయితే సోషల్ మీడియా ప్రభావాన్ని తగ్గించుకోవాలని హితువు పలికారు. యువకులు నిత్యం చైతన్యంగా ఉండాలని అందుకు నీ శ్రమే ఆయుధమని అదే నీ విజయానికి రాజ మార్గం గా మారుతుంది అన్నారు. ఈరోజు ఈద్గా మైదానంలో జరుగుతున్నటువంటి ఈదుల్ ఫితర్ పండగ కేవలం ఒక వేడుకగా కాకుండా ఒక మానవత సందేశం కావాలని సూచించారు. అంతేగాక మన హృదయాలను శుద్ధి చేసుకోవడానికి, మన సంబంధాలను బలపరుచుకోవడానికి, మన సమాజాన్ని మరింత న్యాయబద్ధంగా, దయా హృదయంతో కూడినదిగా మార్చడానికి వేదికగా మారాలని అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మన సమాజ నిర్మాణానికి మన దేశ భవిష్యత్తుకి కంగ్రాణబద్ధులై ఉండాలని కోరారు.జమాఅతె ఇస్లామి హింద్ కొత్తగూడెం సౌత్ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా పేదసాదాలకు అవసరమైన పండుగ సామాగ్రి, నూతన వస్త్రాలు అందచేయడం జరిగినది.

# రంజాన్ పర్వదినం నేపథ్యంలో వృద్ధులకు బియ్యం పంపిణీ



భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినం పురస్కరించుకొని పేద వృద్ధులకు, వికలాంగులకు బియ్యం పంపిణీ చేశారు.ముదిగొండ సంకీర్తన సహకారంతో పేద వృద్ధులకు, వికలాంగులకు బియ్యం పంపిణీ జరిగిందని ఆ సంస్థ అధ్యక్షులు కొమ్మూరు వెంకటేశ్వర్లు తెలిపారు.ముందుగా రంజాన్ పండుగ సందర్భంగా స్వీట్లు, పంపిణీ చేశారు.ముస్లిం ప్రజలకు అధికారులకు అనధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, సయ్యద్ అబ్దుల్ మునాఫ్, డా. గోళ్ల భూపతి రావును శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద సయ్యద్ అబ్దుల్ మునాఫ్, డా. గోళ్ల భూపతి రావు. సమస్తసంస్థ అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు, అలవాల రాజా మాట్లాడారు.ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన ఈ రంజాన్ నెలలో ఉపవాసదీక్షలు, ప్రార్థనలు మనసును పవిత్రం చేసుకోవడానికి, మంచి మార్గంలో నడవడానికి, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించడానికి ఒక మంచి అవకాశం అని,పేదలకు దానం చేయడం ద్వారా సమాజంలో సమానత్వం పెరుగుతుందనీ, ఈ రంజాన్ మీ జీవితంలో ఆనందం, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు.మీరు చేసే ప్రతి ప్రార్థనకు అల్లాహ్ ఆశీస్సులు లభించి, మీ కోరికలు అన్నీ నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. సాయం చేసి ప్రతి చేతిలో ఆ దేవుడు ఉంటాడని వారు అన్నారు. కుమ్మగిరి వెంకటేశ్వర్లు చేసే సేవ మాధవ సేవ అని, కుల మతాతులకు అతీతంగా పేద వృద్ధులకు, వికలాంగులకు ప్రతినెల చేయడం సాహసంతో కూడిన పని అని అన్నారు. పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితికి మా పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నేత అలవాల రాజా పెరియార్, మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్ట శ్రీనివాస్ వాల్మీకి, ట్రైబల్ హెల్పింగ్ హాండ్స్ సొసైటీ అధ్యక్షులు కుంజ అర్జున్, కొమ్మగిరి నిహాల్, అప్పారావు, లక్ష్మణ్, సంకీర్తన, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వారాంతపు సంత బహిరంగ వేలం పాట.

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-గోల్యాతండా, టేకులపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో శ్రీ కోదండ రామాలయం ఆవరణలో ప్రతి శనివారము నిర్వహించే వారాంతపు సంత బహిరంగ వేలం పాట ఈనెల 23వ తేదీ టేకులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించబడునని టేకులపల్లి, గోల్యా తండా సర్పంచులు బోడ బాలు నాయక్, లాకావత్ నాకా నాయక్ లు శనివారం తెలిపారు.గ్రామ పంచాయతీలకు సంబంధించి సంత వేలంపాట నిర్వహించబడుతుందన్నారు. ఈ వేలంపాటలో పాల్గొనదలచిన వారుముందస్తు డిపాజిట్,50,000 వేల రూపాయలు, డిపాజిట్ మొత్తాన్ని నిబంధనల ప్రకారం, జమ చేయాల్సి ఉంటుందన్నారు.ఆసక్తి గలవారు నిర్ణీత సమయంలోగా డిపాజిట్ చెల్లించి, వేలం పాటలో పాల్గొనవలసిందిగా కోరారు. సంత వేలంపాట 2026 ఏప్రిల్ ఒకటో తేదీ నుండి2027 మార్చి వరకు మాత్రమే.



# రజాక్ ఇంటి వద్ద ఘనంగా రంజాన్ వేడుకలు

### రంజాన్ వేడుకల్లో జీఎం షాలెం రాజు





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు రుద్రంపూర్‌లోని ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ నివాసం వద్ద శనివారం జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించి, సాంప్రదాయ పద్ధతిలో ఆతిథ్యాన్ని అందజేశారు. రంజాన్ పర్వదినం యొక్క ప్రాముఖ్యత, సోదరభావం, సామరస్యత, సేవా భావం వంటి విలువలను పరస్పరం చర్చించుకున్నారు. ఈ పర్వదినం సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని జీఎం పేర్కొన్నారు. జీఎం తో పాటు ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనరల్ మేనేజర్ షాలెం రాజుకు ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎం.డి. రజాక్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి సమావేశాలు పరస్పర సంబంధాలను మరింత బలపరుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, సంఘ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రంజాన్ సేవాభావాన్ని తెలిపే పవిత్ర కాలం

**– కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు**

**–రుద్రంపూర్‌లోని ఆర్‌సిఓఏ క్లబ్‌లో ఇఫ్తార్ విందు**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సిఒఏ క్లబ్‌లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆర్ సి ఓ ఏ క్లబ్, త్రీ ఇంక్లైన్ క్లబ్ సంయుక్తంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలెం రాజు హాజరై, ఉపవాసం పాటిస్తున్న సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సహనం, నియమం, సేవా భావాన్ని తెలియజేసే పవిత్ర కాలమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు పరస్పర అవగాహనను పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఇఫ్తార్ అనంతరం విందు కార్యక్రమం కొనసాగింది. వివిధ విభాగాలకు చెందిన అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం కోటి రెడ్డి , అదనపు జనరల్ మేనేజర్ (సివిల్) రామకృష్ణ , ఏరియా ఇంజనీర్ కె.ఎస్.ఎన్. రాజు, ఏజీఎం (పర్సనల్)జి.వి.మోహన్‌రావు, డీజీఎం (హెచ్‌ఆర్‌డీ) జాఫర్, బసీద్, ఎం.డి. రజాక్, పోఓ (వి.కే.సి.ఎం) నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**–సిమెంట్ ట్యాంకర్ ఢీకొని యువకుడు దుర్మారణం**



బూర్గంపాడు సూర్య ( మేజర్ న్యూస్)– మండల పరిధిలోని పోలవరం గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో ఓ యువకుడు అక్కడికక్కడే దుర్మారణం పాలయ్యాడు. ఎదురెదురుగా వస్తున్న సిమెం ట్ ట్యాంకర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికుల కథనం ప్రకారం....ఖమ్మం జిల్లా కారే పల్లి మండలం ముకుందాపురం గ్రామానికి చెం దిన కొండా దేవా (25) తన వ్యక్తిగత పనుల నిమిత్తం భద్రాచలం వచ్చి, పనులు ముగించు కుని తిరిగి తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా, మార్గమధ్యలో పోలవరం గ్రామం సమీపంలో ఎదురుగా వచ్చిన సిమెంట్ ట్యాం కర్ ఆయన బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దేవాకు తీవ్ర గాయాలు కావడం తో ఘటనా స్థలంలోనే మృతి చెందారు. ప్రమా దం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలిం చి, అనంతరం పోస్టుమార్టం నిమిత్తం భద్రాచ లం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బూర్గం పాడు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇల్లందులో ఘోర రోడ్డు ప్రమాదం

**ఆటో కారు ఢీ**

**ఇద్దరు మహిళల మృతి మరో నలుగురి పరిస్థితి విషమం**



ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) ఇల్లందు మండలం మసి వాగు తండా దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతిచెందగా నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. వివరాలోకి వెళ్తే శనివారం రాత్రి ఇల్లందు మండలం మసివాగు గ్రామం లోని రోడ్డుపై వేగంగా ఎదురుగా వస్తున్న కారు గఆటో డీ కొనడంతో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది. ఆటోలో ఉన్న ఇద్దరు మహిళలు మృతి చెందగా విషమ పరిస్థితిలో ఉన్న నలుగురిని 108 వాహనంలో ఇల్లందు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల, క్షతగాత్రుల వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన విశ్వామిత్ర చౌహాన్



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రపంచ అటవీ దినోత్సవం పురస్కరించుకొని తన 1388వ మొక్కను అటవీ ప్రాంతంలో నాటి ప్రకృతి పట్ల తనకున్న మక్కువను చాటుకున్నాడు. తన జీవితకాలం మొక్కలు నాటి చెట్లను పెంచి తన వంతు బాధ్యతగా పచ్చదనం కోసం కృషి చేయడమే తన ముందు ఉన్న లక్ష్యం అని అన్నారు. అనంతరం కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిసరాల్లో ఉన్న అడవుల నుండి గింజలను సేకరించానని చౌహాన్ అన్నారు. కాలుష్యం పెరగడం చెట్లను నరికి వేయడం గ్లోబల్ వార్మింగ్ లాంటి కారణాలవల్ల పర్యావరణం దెబ్బతింటుందని జీవ వైవిధ్యం కొనసాగాలంటే పర్యావరణాన్ని కాపాడుకోవాలని పర్యావరణ పరిరక్షణే మన అందరి రక్షణ అని మొక్కలు నాటే యజ్ఞాన్ని ముందుకు తీసుకెళ్తున్నానన్నారు. బాధ్యత గల పౌరులుగా ప్రతి ఒక్కరు సంవత్సరానికి కనీసం 12 మొక్కలు నాటాలని కోరారు. ప్రభుత్వానికి రెవెన్యూ వచ్చే విధంగా ఎర్రచందనం వంటి వృక్షజాతికి సంబంధించిన మొక్కలు మాత్రమే నాటుతున్నానని ప్రకృతి ప్రేమికులు వృక్షజాతికి సంబంధించిన మొక్కలు నాటి వృక్షసంపదను పెంచాలని చౌహాన్ పిలుపునిచ్చారు.

## రంజాన్ కుల మతాలకు అతీతమైన పండుగ

**–నూతన దుస్తులు పంపిణీచేసిన కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్**

కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్, హనుమాన్ బస్తీ లో 58వ డివిజన్ కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్ నివాసం లో పవిత్రమైన రంజాన్ పండుగ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల మతాలకు అతీతంగా, మానవత్వమే పరమార్థంగా జరుపుకునే పవిత్ర పండుగ రంజాన్‌ను పురస్కరించుకుని, సమాజం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికులకు మరియు చిన్నారుల సంరక్షణలో పాలుపంచుకునే అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలకు కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్ దంపతుల చేతుల మీదుగా వస్త్రాల పంపిణీ చేసారు. సేవా దృక్పథంతో పనిచేస్తున్న వారందరికీ ఈ పండుగ వేళ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమం నిర్వహించి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో కలిసి చేసి సమావేశం నిర్వహించి 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక లో భాగంగా 12 రోజుల కార్యక్రమంలో భాగంగా డివిజన్ అభివృద్ధిలో వారి పాత్రను కొనియాడారు. ఇదే విధంగా మనం సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.







సూర్య
సోమవారం 02, మార్చి 2026

# సింగరేణి అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు అత్యవసరం

**– రూ 50 వేల కోట్ల బకాయిలు తక్షణమే వసూలు చేయాలి**
**– సింగరేణి సి అండ్ ఎండి కి బిఎంఎస్ నేతలు విజ్ఞప్తి**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సింగరేణి బిఎంఎస్ అభిప్రాయపడింది. ఈ మేరకు శుక్రవారం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతిని కలిసి సమగ్రంగా వివరించారు. సింగరేణి సంస్థ అభివృద్ధి దృష్ట్యా కొత్త బొగ్గు గనులను వేలంపాట ద్వారా సాధించాల్సిందేనని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు అయిన ట్రాన్స్కో, జెన్కో నుండి సింగరేణికి రావలసిన రూ 50వేల కోట్ల బకాయిలను తక్షణమే వసూలు చేయాలని సూచించారు.సింగరేణి కార్మిక సంఘాల మెంబర్షిప్ వసూళ్లను కోల్ ఇండియా నమూనాలో అమలు చేయడానికి యాజమాన్యం సహకరించాలన్నారు. జాతీయ బిఎంఎస్ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్చార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నాయకులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ని హైదరాబాద్లోని సింగరేణి భవన్లో కలుసుకుని పలు ముఖ్య అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ సమగ్ర అభివృద్ధి, కార్మికుల భవిష్యత్తు భద్రత దృష్ట్యా కొత్త బొగ్గు గనులను వేలంపాట ద్వారా పొందడం అత్యంత అవసరమని తెలిపారు. అలా చేస్తే సంస్థ ఆర్థికంగా బలపడటంతో పాటు కార్మికులకు భవిష్యత్ భద్రత కలుగుతుందని పేర్కొన్నారు. దీనికి స్పందించిన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్,ఈ విషయంలో బిఎంఎస్ సహకారం కూడా అవసరమని కోరగా, లక్ష్మారెడ్డిసానుకూలంగా స్పందించారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్కో, జెన్కో నుండి సుమారు రూ .50,వేల కోట్ల బకాయిలను వెంటనే వసూలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై చైర్మన్ స్పందిస్తూ, బడ్జెట్ అనంతరం ఈ బకాయిల చెల్లింపుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతాయని తెలిపారు. సింగరేణిలో కార్మిక సంఘాల సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికల వ్యవస్థలో అధిక రాజకీయ జోక్యం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. అయితే కోల్ ఇండియా నమూనాలో చెక్–ఆఫ్ సిస్టమ్ ద్వారా మెంబర్షిప్ సబ్స్క్రిప్షన్ వసూలు చేయడానికి యాజమాన్యం సహకరించాలని కోరారు. దీనిపై చైర్మన్ డైరెక్టర్ (పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్)తో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో ఏబి కేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్, సింగరేణి పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద రమాకాంత్, యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య , ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.ఎస్. పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు చైర్మన్ కి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ లక్ష్మారెడ్డి ని శాలువాతో సత్కరించారు.

# ఘనంగా రంజాన్ పండుగ

**-భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్ధనలు...**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–నెలరోజులు ఉపవాసాల అనంతరం ముస్లింలు శనివారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి మండల వ్యాప్తంగా ఉన్న ముస్లింలు నమాజులు చేశారు. మసీదుల వద్ద ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్ధనలు చేపట్టారు. మసీదులకు ముస్లిములు తగిలిరావడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేసి రంజాన్ పండగ ప్రాముఖ్యతను వివరించారు. ముస్లింల మత గ్రంథమైన ముస్లింల మత గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని అందుకే ఈ రంజాన్ మాసాన్ని ముస్లిములు అత్యంత పవిత్ర మాసంగా భావించాలని సమస్త మానవాళికి మార్గ నిర్దేశంగా ఖురాన్ గ్రంథాన్ని అందించినందుకు కృతజ్ఞులతో ముస్లింలు నెలరోజులు విధిగా ఉపవాసాల ఆచరించి, దానధర్మాలు, స్వీయ నియంత్రణ, క్రమశిక్షణ అలవాడేందుకు ఈ ఉపవాస దీక్షలు చేసామన్నారు. మతసామరస్యానికి ప్రత్యీకగా హిందువులు ముస్లింలకు ఆప్యాయంగా పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ముస్లిం సోదరుల ఇంటికి వెళ్లి స్వీట్లు (సేమియా) ను స్వీకరించారు. అన్నపురెడ్డిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్, వార్డు సభ్యులు పానుగంటి రాఘవులు, గ్రామ పెద్దలు పర్సా మాధవరావు, బాణావత్ బీముడు, యన్నం శ్రీను, పెద్దగౌండ్ల పుల్లారావు, వెంకటేశ్వరరావు, బ్రహ్మం, గ్రామంలో ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు ఇంటికి వెళ్లి పండగ శుభాకాంక్షలు తెలిపారు.



# మద్యం పై మహిళల సమరం

**-పెద్దమిడిసిలేరులో మద్యపాన నిషేధం**

**-మద్యం అమ్మితే చర్యలు తప్పవు**



చర్ల,సూర్య (మేజర్ న్యూస్)–కుటుంబాలను ఆర్థికంగా ఆరోగ్యపరంగా క్షీణింప చేస్తున్న మద్యం మహమ్మారిని తమ గ్రామం నుండి పారదోలాలని మహిళలు నడుం బిగించారు. చర్ల మండలం పెద్ద మిడిసిలేరు గ్రామంలో విచ్చలవిడి మద్యం అమ్మకాలు జరుగుతున్నందున ఆ గ్రామంలో మద్యపానానికి అలవాటైన వ్యక్తులు ఆరోగ్యపరంగా దెబ్బతింటుండగా, వారి కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయి. గ్రామపంచాయతీ సర్పంచ్ బెండబోయిన సుహాసిని నేతృత్వంలో మహిళలు తమ గ్రామంలో మద్యం అమ్మకాలను నిషేధించాలని తీర్మానించుకున్నారు. ఇప్పటివరకు అమ్మింది చాలు ఇకపై గ్రామంలో మద్యం అమ్మకాలు కొనసాగించొద్దు ఒకవేళ మళ్లీ మద్యం అమ్మితే భారీ జరిమానా ఉంటుందంటూ విక్రేతలకు మొదటి హెచ్చరికను చేశారు.గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో కూడా మద్యపాన నిషేధాన్ని అమలు చేసేందుకు త్వరలో మండల స్థాయి అధికారుల సమక్షంలో గ్రామసభ నిర్వహించి తీర్మానం చేయనున్నట్లుగా సర్పంచ్ తెలిపారు. పెద్ద మిడసిలేరు గ్రామంలో మహిళలంతా ముందుకు వచ్చి మద్యం అమ్మకాలపై నిషేధాన్ని ప్రకటించి తీర్మానం చేసినందుకు మండల వ్యాప్తంగా హర్షం వ్యక్తం అవుతుంది. గతంలో పంచాయితీ ఎన్నికలు ముగిసిన తర్వాత చర్ల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ముందుగా మద్యపాన నిషేధాన్ని ప్రకటించగా వారి బాటలోనే మరి కొన్ని పంచాయితీలు అదే నిర్ణయాన్ని పాలకవర్గ సమావేశం నిర్వహించి తీర్మానించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని పెద్ద మిడిసిలేరు గ్రామంలో మద్యపాన నిషేధం కొరకు మహిళలంతా కలిసి తీర్మానం చేసారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కనకమ్మ, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

# అశోక్ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో సేమియా పంపిణీ



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు కొత్తగూడెం పట్టణంలోని సూపర్ బజార్ ప్రాంతంలో అశోక్ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో సేమియా పంపిణీ చేశారు. రంజాన్ పండగను సోదరభావంతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ఆటో డ్రైవర్లు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో స్టాండ్ సభ్యులు మాట్లాడుతూ రంజాన్ పండగ ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని, అందరూ ఆనందంగా పండగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. మత సామరస్యానికి ప్రతీకగా సేమియా పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అశోక్ ఆటో స్టాండ్కు చెందిన ఆటో డ్రైవర్లు, స్థానికులు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. సేమియా పంపిణీతో అక్కడ పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్.కె. మౌలాలి. కనకం, సూరిబాబు చొల్లంగి .శ్రీనివాస్. బి. రమేష్ ఎం. రమేష్ శ్రీను ప్రభాకర్ సోఒన్ బాబు పి. ఉదయ్ కుమార్ గట్టయ్య గోవిందు అమల్ రాజ్,సములు సత్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంతో పాటు మర్కోడులో ముస్లింలు రంజాన్ ఈద్–ఉల్–ఫితర్ పర్వదినాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ ఏడాది



రంజాన్ మాసంలో 30 రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు పాటించి శుక్రవారం నింగిలో నెలవంక కనిపించడంతో ముస్లింలు రంజాన్ పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. తదనంతరం స్థానిక నూతన పాలకవర్గ సర్పంచులు వాసం సుస్మిత, సుతారి రమాదేవి ముస్లింల ఇండ్లను సందర్శించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచులు వారి అతిత్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు పట్టణంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**–ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే కోరం, మున్సిపల్ చైర్ పర్సన్ కిరణ్ మిత్ర**

ఇల్లందు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)–పవిత్ర రంజాన్ పండుగ వేడుకలను ఇల్లందు పట్టణంలో కుల మతాలకతీతంగా ఘనంగా జరుపుకున్నారు. 16 వ వార్డులో ఏర్పాటుచేసిన ఈద్గా వద్ద ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఏఎంసి చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్ల శ్రీనివాస్ తదితరులు ముస్లిం సోదరులతో పాటు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకటవ వార్డు కౌన్సిలర్ సైదా మియా, పదో వార్డు కౌన్సిలర్ జాఫర్, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ (ఏఐసీసీ) అబ్జర్వర్ మహమ్మద్ కాజా గౌస్ మోహినుద్దీన్ స్వగృహాల్లో ఏర్పాటుచేసిన తేనెటి విందుకు ఎమ్మెల్యే పురం కనకయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగ వేడుకలు జరుపుకుంటున్న ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులపాటు కటోర ఉపవాస దినాలను పాటించి ఈరోజు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సూర్య

ఆదివారం 22 మార్చ్ 2026

# కాంగ్రెస్ బడ్జెట్ ఓ అంకెల గారడీ

**-ఆరు గ్యారంటీలు కాదు, ఆరు మోసాలు**

**- మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ కేవలం కాగితాలకే పరిమితమైందని, ఇది పూర్తిగా అంకెల గారడీతో కూడుకున్నదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం ఖమ్మం జిల్లా బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఆరు మోసాలుగా, 420 హామీలు 420 అబద్ధాలుగా మిగిలిపోయాయని ఆయన దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఖర్చుకు, బడ్జెట్ కేటాయింపులకు ఎక్కడా పొంతన లేదని, రెండు గంటల పాటు చదివిన బడ్జెట్ ప్రసంగంలో సామాన్యుడికి ఒరిగిందేమీ లేదని ఆయన విమర్శించారు. నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది.. ఇలా సకల వర్గాలను ఈ బడ్జెట్ మోసం చేసిందని ఆయన ఆరోపించారు

**-సంక్షేమానికి కోత.. అప్పుల ఊబిలోకి రాష్ట్రం**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారిందని బీజేపీ నాయకులు విశ్లేషించారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర అప్పులు రూ. 8,05,840 కోట్లుగా ఉండగా, అది రాబోయే ఏడాదికి రూ. 9 లక్షల కోట్లకు చేరుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మూలధన వ్యయం కేవలం 20 శాతానికే పరిమితం కావడంతో రాష్ట్రంలో ఆస్తుల కల్పన జరగడం లేదని విచారం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీల అమలుకు రూ. 50 వేల కోట్లు కేటాయించినట్లు చెబుతున్న ప్రభుత్వం, మరోవైపు రూ. 58,713 కోట్ల రెవెన్యూ లోటును చూపిస్తోందని, దీనిని బట్టి సంక్షేమ పథకాలు అటకెక్కినట్లేనని స్పష్టం చేశారు. విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని బీజేపీ డిమాండ్ చేస్తే, కేవలం 8 శాతానికే పరిమితం చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్యకు 14 నుంచి 18 శాతం వరకు నిధులు కేటాయిస్తున్నారని గుర్తుచేశారు. దళిత, గిరిజన సంక్షేమానికి ఈ బడ్జెట్‌లో భారీ కోత పడిందని విమర్శించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ సంక్షేమానికి రూ. 40,234 కోట్లు కేటాయించగా, ఈసారి దాన్ని రూ. 11,784 కోట్లకు (75 శాతం కోత) తగ్గించారని, అలాగే ఎస్టీ సంక్షేమానికి గతంలో రూ. 17,169 కోట్లు ఇస్తే, ఇప్పుడు కేవలం రూ. 7,937 కోట్లకు (50 శాతం పైగా కోత) పరిమితం చేశారని, ఇది అణగారిన వర్గాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.

**-కేంద్ర నిధులతో గొప్పలు.. హిందూ ధర్మంపై వివక్ష**

రాష్ట్ర అభివృద్ధికి నిధులన్నీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ పథకాలను కాపీ కొడుతూ తామేదో ఉద్ధరిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటోందని నెల్లూరి కోటేశ్వరరావు ఆరోపించారు. కేంద్రం స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగుతుంటే, కాంగ్రెస్ సర్కార్ మాత్రం 'తెలంగాణ ఉదయిస్తోంది' అంటూ ప్రగల్భాలు పలుకుతోందన్నారు. గోదావరి పుష్కరాలను కుంభమేళా స్థాయిలో నిర్వహిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, తీరా బడ్జెట్‌లో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే కేటాయించడం చూస్తుంటే, హిందూ ధర్మంపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న వివక్ష స్పష్టమవుతోందని వారు ఆరోపించారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు.



**-ఖమ్మం జిల్లాకు తీవ్ర అన్యాయం**

ఈ వార్షిక పద్దులో ఖమ్మం జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని బీజేపీ నాయకులు మండిపడ్డారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, అభివృద్ధి పనులకు తగిన ప్రాధాన్యం దక్కలేదన్నారు. సీతారామ ప్రాజెక్టు, మున్నేరు మరమ్మతులు, తీగల వంతెన వంటి కీలక ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ఎలాంటి ప్రత్యేక కేటాయింపులు లేకపోవడం స్థానికుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోందన్నారు. జిల్లాలో లక్షలాది మంది రైతులు రుణమాఫీ కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ఇటీవల వెలుగుమట్ల ప్రాంతంలో భూ బాధితుల ఇళ్ల కూల్చివేత ఘటన అత్యంత దారుణమని, బాధితులందరికీ సరైన పునరావాసం కల్పించకుండా పక్షపాతంగా వ్యవహరించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**-హామీలు నెరవేర్చే వరకు రాజీలేని పోరాటం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరు పూర్తిగా విఫలమైందని బీజేపీ నేతలు ఆక్షేపించారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రభుత్వ ఉద్యోగులతో 'తన వద్ద ఒక్క రూపాయి కూడా లేదు' అని స్వయంగా ముఖ్యమంత్రి అనడం ఆయన చేతకానితనానికి నిదర్శనమన్నారు. పరిపాలన చేతకాకపోతే తక్షణమే పదవి నుంచి తప్పుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందని, ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు రవి గౌడ్ , శాసనాల సాయిరాం, మణికంఠ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సామాజిక న్యాయంతో కాంగ్రెస్ కమిటీ నియామకం

**-మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీని ప్రకటించినందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసారు. సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా కీలకమైన జిల్లా కాంగ్రెస్ కమిటీని విస్తరించినందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ టి పి సి సి అద్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, అనాదికాలం నుండి పార్టీలో కష్టపడుతున్న అన్ని కుల,మత,వర్గాల వారీగా,ఎన్నికల వాగ్దానం బి సి డిక్లరేషన్ మేరకు ,సామాజిక,రాజకీయ నియమాలను పాటిస్తూ జాబితా తయారు చేయడమైనదని అన్నారు. ఈ సందర్భంలో జిల్లా లోని అన్ని నియోజకవర్గాల నుండి మరికొందరు ఆశావాహులు,కాంగ్రెస్ పార్టీ కొరకు మొదటి నుంచి పనిచేసినవారు ఉన్నారని ముఖ్యంగా యువకులు,మహిళలను మరొక జాబితాగా తీసుకోవాలని టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచించారు, వారి సూచన మేరకు కొద్ది రోజులలో ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి,శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి ల సలహా సూచనల మేరకు రెండవ జాబిత్ తయారు చేసి టి పి సి సి అద్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు పంపుతామని, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. అదే విధంగా ఈ కమిటీ ఏర్పాటుకు సహకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మట్టా రాగమయి లకు కృతజ్ఞతలుతెలిపారు,ముందు ముందు వారి సహాయ,సహకారం ఇలాగే ఉండాలని ఆకాక్షించారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో కోత పెట్టి దళితులకు తీరని అన్యాయం

**-చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అమలు ఊసే లేదు**

**-బడ్జెట్‌లో దళిత సంక్షేమానికి భారీ కోతలు,-బడ్జెట్ లో దళితులకు నిధులు పెంచాలి**

**-కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఖమ్మంలో రాష్ట్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం**

**-కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్ డిమాండ్**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**




కేజీదళితుల సంక్షేమానికి చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ ద్వారా అభివృద్ధి పథం చూపిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రస్తుతం ఆ హామీలను పూర్తిగా విస్మరించి దళితులను మోసం చేసిందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్ తీవ్రంగా విమర్శించారు.శనివారం స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ గేట్ ఎదురుగా కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో మనోహర్ మాట్లాడుతూ గత బడ్జెట్‌లో ఎస్సీ సంక్షేమానికి రూ.40,232 కోట్లు కేటాయించగా, ఈసారి కేవలం రూ.11,784 కోట్లు మాత్రమే కేటాయించడం తీవ్రమైన అన్యాయమన్నారు. ఇది సుమారు 70 శాతం కోతగా నిలిచిందని తెలిపారు.దళితుల అభివృద్ధి పేరుతో మాటలు మాత్రమే చెప్పి, ఆచరణలో మాత్రం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం'దళిత బంధు' పేరుతో రూ.10 లక్షలు ఇస్తామని ప్రకటించి పూర్తిగా అమలు చేయలేకపోయిందని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం'అంబేద్కర్ ఓవర్సీస్' పథకం ద్వారా రూ.12 లక్షలు ఇస్తామని ప్రకటించినప్పటికీ, బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు.దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు వారి సంక్షేమాన్ని పక్కన పెట్టడం బాధాకరమని, దళితుల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతోందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌ను సవరించి కనీసం రూ.50,000 కోట్లు ఎస్సీ సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరిగే ఆందోళనలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, నకరికంటి చిరంజీవి, కెవిపిఎస్ టూ టౌన్ అధ్యక్షులు సుభాష్ పివాల్, జిల్లా నాయకులు కర్లకుంట నరేష్, పగిడిపల్లి వెంకట్రావు తదితరులు తదితరులు పాల్గొన్నారు..

సూర్య
www.suryaa.com
శనివారం 21 మార్చ్ 2026

# అల్లాహ్ అందరిని చల్లంగా చూడాలి..

## -ఖమ్మం గొల్లగూడ ఈద్గాలో ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ తుమ్మల యుగంధర్..



**ఖమ్మం సూర్య ప్రతినిధి**

పవిత్ర రంజాన్ పర్వ దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా ముస్లిం మైనారిటీ ప్రజానీకం ఈద్-ఉల్-ఫిత్ర్ నమాజును భక్తి శ్రద్ధలతో ఆచరించారు.. ఈసందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని గొల్లగూడ ఈద్గా ప్రాంతంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు.. 30 రోజుల కఠోర ఉపవాస దీక్ష అనంతరం రంజాన్ పండుగను మీరంతా ఘనంగా చేసుకోవాలని ఆ అల్లాహ్ ఆశీర్వాదాలు అందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు..శుభాకాంక్షలు తెలిపిన వారిలో కార్పొరేటర్ నాగుల్ మీరా, కాంగ్రెస్ పార్టీ ముస్లిశీ మైనారిటీ నాయకులు మహమ్మద్ అశ్రీఫ్, రషీద్, మత పెద్దలు ముస్లిమ్ మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు..రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగ. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షలు (రోజా), ప్రార్థనలు, దానధర్మాల (జకాత్) ముగింపుగా ఈ పండుగను జరుపుకుంటారని, క్రమశిక్షణ, త్యాగం, ఆత్మీయత, పేదలకు సహాయం చేయడం వంటి మానవీయ విలువలను చాటిచెబుతుందన్నారు





### రంజాన్ పండుగ విశిష్టతలు

పవిత్ర మాసం.. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 9వ నెల (రంజాన్) లో దివ్య ఖురాన్ అవతరించిందని, అందుకే ఈ నెల అత్యంత పవిత్రమైనదని, రోజా (ఉపవాసం): తెల్లవారుజాము (సహర్) నుండి సాయంత్రం (ఇఫ్తార్) వరకు ఏమీ తినకుండా, త్రాగకుండా ఉపవాసం ఉంటూ, ఆత్మనిగ్రహాన్ని పాటిస్తారని, దానధర్మాలు (జకాత్ డ ఫిత్రా): రంజాన్ నెలలో ధనవంతులు తమ సంపదలో కొంత భాగాన్ని పేదలకు దానంగా (జకాత్) ఇస్తారని,. పండుగ రోజున ఎవరూ ఆకలితో ఉండకూడదనేది ముఖ్య ఉద్దేశం. అని ఆయన అన్నారు.

### సామూహిక ప్రార్థనలు:

పండుగ రోజు ఉదయం ముస్లింలు కొత్త బట్టలు ధరించి మసీదులు లేదా ఈద్గాల వద్ద ప్రత్యేక సామూహిక ప్రార్థనలు (ఈద్ సలాహ్) నిర్వహిస్తారు.ఆత్మీయత: ఒకరికొకరు 'ఈద్ ముబారక్' చెప్పుకుంటూ ఆలింగనం చేసుకుంటారు, ఇళ్లలో ప్రత్యేక వంటకాలు (సేమ్యా) తయారు చేసుకుని బంధుమిత్రులతో పంచుకుంటారు.శాంతి డ సోదరభావం: ఈ పండుగ మనుషుల మధ్య ప్రేమ, ఐక్యతను పెంచుతుందని చెప్పారు.రంజాన్ అంటే క్రమశిక్షణతో కూడిన జీవనం, దైవభక్తి, తోటివారి పట్ల ప్రేమాభిమానాలను ప్రదర్శించే పండుగ. అని ఆయన అన్నారు. ' క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే... రంజాన్ పండుగ అని ఆయన అన్నారు.



### క్యా పడ్ రహే హో...

-ఖమ్మం సిటీ సెంట్రల్ లైబ్రరీ మాజీ చైర్మన్ మహమ్మద్ అశ్రీఫ్ చిన్నారులకు ఆత్మీయ పలకరింపు..:: డాక్టర్ తుమ్మల యుగంధర్..రంజాన్ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ తుమ్మల యుగంధర్...కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సిటీ సెంట్రల్ లైబ్రరీ మాజీ చైర్మన్ మహమ్మద్ అశ్రీఫ్ నివాసానికి వెళ్లి వారు అందించిన ఆతిధ్యాన్ని స్వీకరించి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. మహమ్మద్ అశ్రీఫ్, ఆఫ్రోజ్ ల చిన్నారులతో కాసేపు ముచ్చటించి విద్య అంశాలను అడిగి తెలుసుకుని, చిన్నారుల్లో జోష్ ను నింపారు..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్కే మార్బుల్స్ అధినేత షేక్ ఖాసిం నివాసంలో..రంజాన్ పండుగను పురస్కరించుకొని ఎస్కే మార్బుల్స్ అధినేత షేక్ ఖాసీం నివాసానికి వెళ్లి ఈద్ ముబారక్ చెబుతూ.. షేక్ ఖాసిం అందించిన ఆతిధ్యాన్ని స్వీకరించి శుభకాంక్షలు తెలిపారు.-టీ డబ్ల్యూ జె ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ నివాసంలో.. రంజాన్ పండుగను పురస్కరించుకొని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ తన నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ రంజాన్ త్యోహార్ కార్యక్రమానికి హాజరై వారు అందించిన ఆతిధ్యాన్ని ఆతిధ్యాన్ని స్వీకరించారు..



# వివిధ గ్రామాల్లో ఘనంగా రంజాన్ వేడుకలు

## -అల్లా దయతో అందరూ ఆనందంగా ఉండాలి
## -కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసం అత్యంత నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు పాటించి రంజాన్ పండుగను నిర్వహించుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. హిందు...ముస్లింలు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. కోరట్లగూడెం ఈద్గా వద్ద జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.త్యాగాలకు రంజాన్ ప్రతీక అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అల్లా దయతో అందరి జీవితాలలో ఆనందం. ఆయురారోగ్యాలు మెండుగా ఉండాలని కోరారు.నేలకొండపల్లి లో రియల్ ఎస్టేట్స్ ప్రతినిధి షేక్ బాసింసాహెబ్ నివాసంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. హిందువులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. షేక్ బుదూషియా,షేక్ కుర్షద్ తదితరులు పాల్గొన్నారు.పట్టణంలో జరిగిన పలుచోట్ల జెర్రిపోతుల అంజని, బచ్చలకూరి నాగరాజు, రేగూరి వాసవి,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ ఆక్రమణ స్థలం స్వాధీనం

## -హద్దులు తొలిగించిన రెవిన్యూ సిబ్బంది

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ స్థలం ను ఆక్రమించుకుని కంచె ఏర్పాటు చేయటంతో అధికార యంత్రాంగం కంచె ను తొలిగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలం ను స్థానికుడు అక్రమించుకుని కంచె ఏర్పాటు చేశారు.ఈ విషయంలో గ్రామంలో వివాదం చోటు చేసుకుంది. పంచాయతీ కార్యదర్శి ఘటన స్థలం వద్దకు వెళ్లి కంచె ఏర్పాటు చేయవద్దని సూచించారు.కానీ వారు ఖాతరు చేయకపోవటంతో ఈ మేరకు స్థానిక సర్పంచ్ బోయిన వేణు,పంచాయతీ కార్యదర్శి హనుమంతు లు స్థానిక తహాశీల్దార్ కు ఫిర్యాదు చేశారు.కాగా ఇటీవల పలు మార్లు సర్వే నిర్వహించారు.శనివారం నేలకొండపల్లి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు,మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు లు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. అంచనామా నిర్వహించిన అనంతరం అక్రమణ నిర్ధారణకు వచ్చారు.ఈ మేరకు పంచాయతీ రెవెన్యూ సిబ్బందితో అక్రమదారులు వేసిన కంచెను తొలగించారు. ప్రభుత్వ స్థలమును స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా తాసిల్దారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...ప్రభుత్వ స్థలాల అక్రములను సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.







# అక్రమ వ్యాపారాల అనకొండ..దండ

-సిండికేటుకు... ఆయనే అండా..దండ
-ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్న బడా బాబులు
-నియోజకవర్గశీలో లెక్కలేని వ్యాపారాలు
-చిట్టీలు,మద్యం,రియల్ ఎస్టేట్, ఫైనాన్స్,ఇసుక, గ్రావెల్, బంకులు ఇలా అనేకం
-బడా మోసాల నుండి గిరిజనులను కాపాడాలి
-జిల్లాలోని అన్ని శాఖల అధికారులు దృష్టి సారించాలి
-అక్షర మహిళా మండలి పూనెం సరోజ డిమాండ్





మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– అక్రమ వ్యాపారాలకు ఆయన పెట్టింది పేరు.ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గ పరిధిలోని సుమారు అన్ని మండలాల్లో ఆయన అక్రమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింపజేశారు.గతంలో చిట్టీలు,మద్యం వ్యాపారం,రియల్ ఎస్టేట్ పైనే దృష్టి పెట్టి అమాయక గిరిజనుల పేరిట వ్యాపారంలో కోట్లు గడించారు.తన ఆర్థిక దాహం రోజురోజుకూ పెరిగి అతని కన్ను సహజ వనరులైన ఇసుక,గ్రావెల్ పై పడింది.అంతే కాకుండా అప్పుడే భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం అన్నీ కలిసొచ్చాయి.అనుకున్నదే తడవుగా వ్యాపారాన్ని పినపాక, అశ్వాపురం, మణుగూరు ఇలా విస్తరిస్తూ వచ్చారు.అమాయక గిరిజనుల పేరిట అనేక అనుమతులు పొంది గిరిజనులను మోసం చేసి..చేస్తూ కోట్లాది రూపాయలను కొల్లగొట్టారు.ఇలా అనేక రకాల అక్రమ బిజినెస్ ల ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అనకొండలపై చర్యలు తీసుకోవాలని సరోజ డిమాండ్ చేశారు.ఆయన అక్రమాలపై జిల్లా విజిలెన్స్, ఆదాయ పన్ను శాఖలతో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీ లు ప్రత్యేక దృష్టి సారించాలని సరోజ డిమాండ్ చేశారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పట్టణ పోలీసులు



భద్రాచలం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్ )– కేసీఆర్ కాలనీ జరిగిన (రంజాన్ పండుగ పర్వదినం) ఈద్గా కార్యక్రమంలో భద్రాచలం పట్టణ సిఐ నాగరాజు ఎస్ఐ రామకృష్ణ, మహిళా ఎస్సై స్వప్న, పాల్గొన్నారు.. అనంతరం పట్టణ సిఐ నాగరాజు మాట్లాడుతూ రంజాన్ పండుగ పర్వదినం ఎంతో పవిత్రమైన పండగని ...రమదాన్ ఇస్లామీయ చంద్రమాస పంచాంగంలో తొమ్మిదవ నెల. పవిత్ర దైవ గ్రంథం ఖురాను అవతరించినదని ఆయన అన్నారు."రమదాన్" మాసంలోనే ...రమదాన్ పండుగ కు మరో పేరు "ఈద్ ఉల్ ఫిత్ర". ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. ' పండుగ ' అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే..దాని వెనుక ఒక మంచి సందేశం దాగి వుంటుందని ' పండుగ ' మానావాళికి హితాన్ని బోధిస్తుందని,. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే "రమదాన్" పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది.ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల "రమదాన్", దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే "రమదాన్" మాసం అని తెలిపారు.. అనంతరం అక్కడికి వచ్చిన చిన్నపిల్లలతో కలిసి ఫోటోలు దిగి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పురాతన "హనుమాన్" దేవాలయానికి రక్షణఏది

– సింగరేణి పాదాల కింద నలిగిపోతున్న పురాతన దేవాలయం
– కనుమరుగవుతున్న వందల ఏళ్ల నాటి హనుమాన్ దేవాలయం
– జీకే ఓ సి విస్తరణలో కనుమరుగు కావాల్సిందేనా!



కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి కొత్తగూడెం ఏరియాలో విస్తరణలో భాగంగా వందల ఏళ్ల నాటి ఆంజనేయ స్వామి దేవాలయం కనుమరుగవుతోందని విశ్వహిందూ పరిషత్ నాయకులు, కార్యకర్తలు, హనుమాన్ భక్తులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి సంస్థ ఆవిర్భావానికి ముందు నుంచే ప్రాంతంలో ఆంజనేయ దేవాలయం ఉన్నట్లు ఆ కాలం నాటి చరిత్రకారులు చెబుతున్నట్లు తెలుస్తోంది. సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని బొగ్గు గనుల విస్తరణలో భాగంగా నూతనంగా గౌతమ్ పూర్ ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ఏర్పాటు కోసం సింగరేణి యాజమాన్య పర్యవేక్షణలో తవ్వకాలు ప్రారంభించారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అధికారులు యాజమాన్యానికి ఈ ఆంజనేయ దేవాలయం విషయంలో ఏమి సూచనలు చేసిందో ఎవ్వరికి అంతుపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గౌతమ్ కాని ఓపెన్ కాస్ట్ బొగ్గు గని విస్తరణలో భాగంగా యాజమాన్యం తన ఫలితాలు చేసుకుంటూ పోతుందే తప్ప దాని విషయంలో ఎలాంటి సూచనలు వస్తాయో చూడకుండా చదువుకుంటూ పోతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. వందల ఏళ్ల నాటి ఆంజనేయ స్వామి దేవాలయం కనుమరుగు కావటం పై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సదరు దేవాలయం కనుమరుగవుతుందన్న విషయం విస్తృత స్థాయి ప్రచారం జరుగుతున్నదో హిందువులు అవాక్కవుతున్నారు. సెవెన్ ఇంక్లైన్ ఎత్తుగడ్డ ఆంజనేయస్వామి దేవాలయాన్ని తొలగించే విషయంలో యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకోబోతుందో ఎవరికీ అర్థం కాని పరిస్థితి నెలకొంది. అయితే ఈ విషయం పై విశ్వహిందూపరిషత్ కార్యకర్త సొప్పరి క్రాంతి సదరు ఆంజనేయ స్వామి దేవాలయం తో పాటు ఆ దేవాలయంలో ప్రతిష్టించి ఉన్న సుమారు ఆరడుగుల హనుమాన్ విగ్రహాన్ని కాపాడాలని కోరుతున్నారు. అంతేగాక దేవాలయానికి సంబంధించి విగ్రహాలను యాజమాన్యం ఎక్కడ ఉంటుందో ఎవరికి అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. అయితే విషయం ఎందుకు పరిషత్ కార్యకర్త సూపర్ క్రాంతి మాత్రం కార్మిక ప్రాంతంగా ఉన్న 4 ఇంక్లైన్లో గల కోల్ టెస్టింగ్ భవనానికి సమీపంలోని ఖాళీగా ఉన్న భూమిలో యాజమాన్యమే ఏర్పాటు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ తో పాటు అధికారులు హిందూ వాదులతో, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలతో చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పక తప్పదు. ఈ ఈ ఆంజనేయ దేవాలయం తో పాటు అందులోని విగ్రహాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని విషయం కార్యకర్తలు కోరుతున్నారు.

# ఏక్తా హౌస్ లో రంజాన్ వేడుకలు

–ముఖ్య అతిథిగా హాజరైన చైర్ పర్సన్ కిరణమిత్ర



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు ఏక్తా హౌస్ సభ్యులు మునాఫ్ ఆధ్వర్యంలో లో రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హౌస్ సభ్యులు అబ్దుల్ మునాఫ్ ఆధ్వర్యంలో సేమియా పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కిరణ్ మిత్ర మాట్లాడుతూ రంజాన్ పండుగ వేడుకలను ఏక్త హౌస్ లో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, కుల మతాలకతీతంగా ప్రజలు ఈ వేడుకలను నిర్వహించుకుంటున్నారని, అల్లా దయవల్ల అందరం సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. మునాఫ్ మాట్లాడుతూ తన తండ్రి అబ్దుల్ మన్నాన్ గత 20 ఏళ్లుగా ప్రతి రంజాన్ పండుగకు స్నేహితులకు, బంధువులకు తేనేటి విందు ఏర్పాటుచేసి వారి దీవెనలను పొంది వారని, తాను కూడా అదే బాటలో పయనించి ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నానని అన్నారు. తమ కోరికను మన్నించి సేమియా పాయసాన్ని స్వీకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రంజాన్ తో సమాజంలో ఐక్యత, శాంతి పరస్పర గౌరవం పెరుగుతుంది

–టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు
–కొత్తగూడెం ఈద్గా వద్ద మైనారిటీ సోదరుల ప్రార్థన
–రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నాగా సీతారాములు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–రంజాన్ మాసంతో సమాజంలో ఐక్యత, శాంతి పరస్పర గౌరవం పెరుగుతుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ఈద్గా వద్ద రంజాన్ సందర్భంగా మైనార్టీ సోదరుల ప్రార్థనకు చేరుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ఉపవాసం ద్వారా కేవలం ఆధ్యాత్మిక శుద్ధి మాత్రమే కాదని, పరస్పర గౌరవం,సహనం వంటి విలువలను కూడా నేర్పిస్తుందని విభిన్న మతాలు ఉన్నా మనందరి లక్ష్యం శాంతి, మానవత,సౌభ్రాతృత్వమేనని ఐక్యతతో ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఈ రంజాన్ పర్వదినం మనలో ప్రేమను పెంపొందించి, సమాజంలో శాంతి,ఐక్యతను బలపరచాలని అన్నారు.

# ఈద్గా వద్ద ముస్లిం సోదరులను కలసిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ వేడుకలను జరుపుకుంటున్న ముస్లిం సోదరులను మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ,టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగల రాజేందర్ ఈద్గా వద్ద కలుసుకొని పండగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం భారత రాష్ట్ర సమితి కుటుంబంలో భాగమైన ముస్లిం సోదరుల స్వగృహాలకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లౌకిక తత్వాన్ని కాపాడుతూ శాంతియుతంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షల నిర్వహించి ఈరోజు పండగ జరుపుకుంటున్న ప్రతి ముస్లిం సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ జబ్బార్, ఎస్కే చాంద్ పాషా, ఉపాధ్యక్షులు నబి, మీర్జా బేగం మాజీ కో ఆప్షన్ సభ్యులు ఘాజీ సిటీ కేబుల్ రిపోర్టర్ యూనిస్‌ల స్వగృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

